316051

Reg. No. 1118. విడిపత్రిక అణ్ణర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS. MONDAY. 24-4-1944 No 20

సోవియటు సంధిషరతులు ఫిన్లెండ్ నిరాకరణము

ఉభయదేశాలకూ సంప్రదింపులు ఇంతటితో సమాప్తమైనవి

మాస్కో, ఏప్రిల్ 22:

సోవియటు డిప్యూటీ విదేశాంగ మంత్రి యగు విస్మిన్‌స్కీగారు, నేడొక ప్రకటనగావిస్తూ, సోవియటు ప్రభుత్వము పంపిన షరతులను ఫిన్లండుప్రభుత్వం నిరాకరించినదనీ, దానితో ఉభయదేశాలకూ జరుగుచున్న యుద్ధవిరామపు ప్రసంగాలు తెగిపోయినవనీ వెల్లడించారు.

సోవియటుప్రభుత్వం మొదట సూచించిన షరతులకు ఫిన్లండుప్రభుత్వం మార్చి 8 వ తేదీన జవాబుపంపినది. ఆ జవాబు సంతృప్తికరంగాలేదనీ, సోవియటు ప్రభుత్వంవారు డాపాస్‌కివిగారిద్వారా పంపిన షరతులే కనీసమైనవనీ, వానిని మార్చుటకు వీలు లేదనీ సోవియటుప్రభుత్వం ఫిన్లాండుకు తెలియజేసింది. అటుపిమ్మట, ఫిన్నిషుప్రభుత్వ ప్రతినిధులు మాస్కోకు జన, మార్చి 27, 28 తేదీలలో, రష్యను విదేశాంగమంత్రి మాలటావ్‌గారితో సంప్రదింపులు సాగించిరి. సోవియటుప్రభుత్వం, ఫిన్లండు ప్రతినిధులకుపుడు క్రొత్త షరతుల నందచేసిరి. ఫిన్నిషు రాయబార వర్గంతమ దేశమునకు తిరిగిపెళ్లి సంగతులను తమ ప్రభుత్వమునకు దెలిపిన పిమ్మట, ఫిన్లండు స్వీడను ప్రభుత్వంద్వారా రష్యాకు సమాధానం పంపినది. "రష్యాతో యుద్ధం విరమించి శాంతిని నెలకొల్పుకొనుటకు ఫిన్లండు ఎంతయో ఆతురతతో నున్నద'నీ, "కాని రష్యను ప్రభుత్వం తమ కిపుడొసగిన షరతులు మాత్రం అంగీకరింపజాలమ, నీ ఫిన్లండు తన జవాబులో తెలియ జేసింది.

మాలటావ్ గారు ఫిన్నిషు రాయబార వర్గానికి ఈక్రింది షరతులను అందజేసిరని మాస్కో రేడియో ప్రకటించింది:—

(1) జర్మనీతో తెగతెంపులు చేసుకోవాలి. ఫిన్లండునందున్న జర్మనుసేనలను యుద్ధనౌకలను తమదేశంలో నిర్బంధించి యుంచాలి. లేకపోతే ఏప్రిలు నెలాఖరులోగా వానిని ఫిన్లండు సరిహద్దులనుంచి జెళ్లగొట్టాలి.

(2) 1940 సం॥న ఫిన్లండు-రష్యాలు గావించుకొనిన ఒడంబడికను పునరుద్ధరించాలి. ఫిన్నిషు సేనలను 1940 సం॥పు సరిహద్దుల లోపలకు ఉపసంహరించుకోవాలి.

(3) ఫిన్లండులో జైదీలుగనున్న రష్యను సైనికులను ప్రజలను వెంటనే విడదీపుచ్చాలి. అదేవిధంగా, రష్యాకూడ తన దేశంలోని ఫిన్నిషు ఖైదీలను నిర్బంధితులను విడచిపెడుతుంది

(4) ఫిన్నిషు సైనికబలాలను నూటికి 50 వంతులకు తగ్గించి మిగిలిన సైనికులను ఇండ్లకు పంపివేయాలి.

(5) 60 కోట్ల డాలర్లను, రష్యాకు నష్టపరిహారంగా ఫిన్లండు చెల్లించాలి. ఈ మొత్తాన్ని అయిదేండ్ల మీద చెల్లింపవచ్చు.

(6) పెట్సమో రేవును రష్యాకు ఇచ్చివేయాలి.

(7) పై ఆరు షరతులకు ఫిన్లండు అంగీకరిస్తే సోవియటు ప్రభుత్వం—ఏవిధమును పరిహారమును కోరకుండా సే-హంగో దీని తనకురావాలనే వాదాన్ని వదలుకుంటుంది. 2వ పేజీ చూడుడు

మిత్రనౌకాబలాల సమీకరణ

'ఏప్రిల్ ఆఖరులోనే ఐరోపాదండయాత్ర'

డన్‌కర్క్ తరువాత ఇట్టికేంద్రీకరణం జరగలేదు

జర్మన్ రేడియో ప్రకటించిన వార్త

లండను, ఏప్రిల్ 21:

ఇంగ్లీషు ఛానెలులో అమెరికను, ఫ్రెంచి, ఇటలీ, బ్రిటిషు నౌకలు బ్రహ్మాండగా కేంద్రీకరింపబడివున్నవనీ, డంకర్కు అనంతరం మరెన్నడూ ఇంత పెద్ద సంరంభం జరగలేదనీ జర్మను రేడియోలో నేడు ప్రకటించారు. నిత్యం లండను రైల్వేస్టేషనునుండి ఛానలు తూర్పు, దక్షిణ కోస్తా రేవులకు మిత్రరాజ్య సైన్యాలను తీసుకొని రైలుబండ్లు వెళ్లుతూనే వున్నవనికూడా ఆప్రకటనలో తెలియజేయబడినది.

స్టాక్‌హోమ్, ఏప్రిల్ 22:

ఏప్రిల్ నెలాఖరులోగా యూరప్‌మీద దండయాత్ర జరుగుతుందని తన దృఢవిశ్వాసమైనట్లు ఒక జర్మన్‌సేనాని స్కాండినేవియా వార్తాసంస్థకు తెలియజేసెను.

ఏప్రిల్ నెల చివరి పదిరోజులలో ఛానల్ ఆటుపోటు అత్యధికంగా వుంటుంది గనుక, దండయాత్రకు ఆ సమయం అనుకూలంగా వుండవచ్చునని ఆతడు భావించెను.

యూరప్‌పై దెబ్బ తీసే సమయంలోనే, ఇటలీ ఉత్తరభాగంలోకూడా మిత్రబలములు దెబ్బ తీయగలవని అతడు సూచించెను. ఇటువంటి సంకల్పం మిత్రబలాధిపతులకు లేని పక్షంలో, అతి మందగతిని నడిచేఇటలీరంగంలో ప్రస్తుతం నెట్టూనోవద్ద మిత్రబలములను చేర్చివుంచవలసిన అగత్యమేమీ లేదని ఆతడు చెప్పెను.

2 పేజీ చూడుడు

యుద్ధానంతర విమాన ప్రయాణసౌకర్యాలు

15 కోట్లు వ్యయానికి 10 సం॥ల ప్రణాళిక

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:—

సంగ్రామానంతరం, ఈదేశంలో విమాన ప్రయాణాల సౌకర్యాల అభివృద్ధిని గురించి ఆలోచించుటకు నియమింపబడిన కేంద్రసంఘం నిన్నటిదినం సర్ మహమ్మద్ ఉస్మాన్‌గారి అధ్యక్షతను సమావేశమైనది. సంగ్రామానంతరం దేశమునంతా విమానరహదారులతో అల్లివేయడానికి తగిన ప్లానులను అధికారులు ఈసంఘం వారి యెదుటనుంచిరనీ, సంఘంవారు వాని నామోదించిరనీ తెలియుచున్నది.

వీరు ఆమోదించిన ప్రణాళిక ప్రకారం, దేశమంతటా షుమారు నూరువిమానాశ్రయా లేర్పరుపబడును. ప్రధానమనుపట్టణము లన్నిటికీ విమానసౌకర్యం కల్గించేటట్లు 9 పెద్దరహదారులు నిర్మాణింపబడెను. యుద్ధం ముగియగానే, సైనికశాఖలనుండి వచ్చు వైమానికులు, విమానాశ్రయముల పనివారు సమృద్ధిగ లభింతురు. అయినా ఈ పనులకు కావలసిన వారికి శిక్షణ మొసగుటకు, ఒక వైమానిక కేంద్ర శిక్షణశాల నెలకొల్పబడును.

వైమానికాభివృద్ధికి ఖగోళశాస్త్ర విజ్ఞానముగూడ చాల అవసరము. అందుచే, ఖగోళశాస్త్ర పరిశోధన శాఖను అభివృద్ధి పరచుటకుగూడ ఈప్రణాళికయం దేర్పాటు లొనర్పబడెను.

భారతప్రభుత్వంలో, సివిల్ ఏవియేషన్‌కు ప్రత్యేకమైన ఒక ఉద్యోగశాఖ వుంటుంది. విమానాలను కూర్చుట, మరమ్మతులను చేయుట మొదలగు పనులను మాత్రమే పరిచట జరిపిస్తారు. కాని దానితోపాటు, కాలక్రమేణా విమాన నిర్మాణం గూడ ఈ దేశంలోనే జరిపించుటకి శాఖవారు ప్రయత్నింపవచ్చు.

ఈ ప్రణాళిక అంతా అమలులోకి వచ్చుటకు రు 15 కోట్లు వ్యయమవుతుంది. దీనిని రెండు పంచవార్షిక కార్యక్రమాల లోనికి విభజిస్తారు.

ప్రస్తుతం ఈ కమిటీవారు ఆమోదించిన ప్రణాళికను ప్రభుత్వ కార్యవర్గపు ప్రత్యేకోపసంఘము రెండుసార్లు సంచలబడును వారి ఆమోదము గూడ పొందినపిదప అమలులోనికి వచ్చును.

ఉపయోగం మాలిన ఊకదంపుడు ప్రసంగాలు

కామన్సులో సామ్రాజ్య చర్చపై 'డెయిలీహెరాల్డు' పత్రికవ్యాఖ్య

లండను, ఏప్రిలు 22:

"డెయిలీ హెరాల్డ్" పత్రిక ఇలా వ్రాస్తున్నది: "ఇవన్నీ కేవలం ఉపయోగం మాలిన ఊకదంపుడు ఉపన్యాసాలు. బ్రిటిష్ కామన్వెల్త్ ఐకమత్యాన్ని ఇంతగా పొగడుతున్నారుకదా? ఈఐకమత్యం ద్వారా, ఏ ప్రయోజనాన్ని సాధించబోతున్నారు? ఇతర రాజ్యాలతో పోటీపడి బ్రిటిషు కామన్వెల్తును ఉద్ధరించాలన్నదేనా మీ ఉద్దేశం. మిగతా ప్రపంచంతో పోటీ చేయకపోతే, భాగస్వామ్య విధానాన్ని అవలంబించకూడదా? మిగతా ప్రపంచం ప్రసక్తే ఈ ప్రతిపాదనలో లేదు. సామ్రాజ్య విధానంపట్ల ఒక సోషలిస్టు నాయకుడు ఇలా ప్రసంగించాడంటే, అతడిపక్ష అభిప్రాయాలన్నీ ఇదేవిధంగా వున్నవని అర్థం చేసుకోవలసి వస్తున్నది. లేదా, అంతర్జాతీయ ఆర్థిక సహకార వాంఛ ప్రబలిన కారణంచేతనైనా విన్‌స్టెల్ ఈ విధంగా ఉపన్యసించి వుండవచ్చు. సామ్రాజ్యవాద విమర్శకుల వ్యాఖ్యలను సోషలిస్టులు పెడచెవినిపెట్టి తమ పార్టీ లక్ష్యాలను సాధించడానికి యత్నించవచ్చు."

కామన్సు సభలో భావిసామ్రాజ్య సంబంధాలనుగురించి జరిగిన చర్చలో ప్రభుత్వసభ్యులు ప్రతిపక్ష సభ్యులు కూడా ఏకీభావాన్ని ప్రదర్శించడం శ్రోతలకు తృప్తి కలిగించింది. కార్మికపక్షం తరపున మామూలుగా తీవ్రధోరణి కనబరిచే విన్‌స్టెల్, మామూలుగా కన్సర్వేటివ్ పక్షసభ్యులను, తలదన్నే సర్ హెర్బర్ట్ విలియం ఉభయులు బ్రిటిషు సామ్రాజ్యం యుద్ధాంతానికి చెక్కుచెదరకుండా బయటపడాలని ఉద్ఘాటించారు. ఆర్థిక యుద్ధవిధాన శాఖా మంత్రి డాక్టర్ డాల్టన్ అట్టావా ఒడంబడికను పూర్తిగా సమర్థించాడు. (ఈ ఒడంబడికపట్లనే భారతదేశం యుద్ధానికిపూర్వం తీవ్రమైన ఆక్షేపణ తెలియజేసింది.)

కామన్సు చర్చను గురించి టోరీపక్ష పత్రిక "డెయిలీ మెయిల్" ఇలా వ్రాస్తున్నది: "సామ్రాజ్యం అనే పదంలో ఏదైనా అవమానకరమైన అంశం వున్నదని ఎవరైనా భావిస్తుంటే, అందరికి తగిన సమాధానం విన్‌స్టెల్ చేసిన ఆర్భుతమైన ప్రసంగమే. కేవలం మాదేశం, మాప్రజ అనుకునేవారు కొందరు సామ్రాజ్యాన్ని పరిహసిస్తుంటారు. ఇట్టివారు 45 సంవత్సరాల క్రితం వుండవలసినవారు. బలీయమైన బ్రిటిషుసామ్రాజ్యం ప్రపంచ సుస్థిరత్వానికి సహాయభూతంగా పరిణమిస్తుంది"

ఇదివరలో జరిగిన తప్పులను అంగీకరిస్తూ డెయిలీమెయిల్ ఇలాకూడా వ్రాస్తున్నది. "రక్షణవిషయంలో, విదేశాంగ నీతివిషయంలో, ఆర్థిక విషయంలో సామ్రాజ్యమంతటికీ ఒకవిధానం వుండడం అవసరం. సామ్రాజ్యాన్ని అభివృద్ధిచేసి, బలపరచడాన్ని ప్రోత్సహించాలి. అధినివేశాలవద్ద సరకు కొంటూ, వాటికి ఇతరసరకును అమ్మాలి."

"బలవంతపు విధానం ప్రమాదకరమైనది"

లండన్, ఏప్రిలు 22:

కామన్సుసభలో బ్రిటిషు కామన్వెల్తు రాజ్యాల భావిసంబంధాలను గురించి జరిగిన చర్చపై "మాంచెస్టరు గార్డియన్" పత్రిక ఇలా వ్రాస్తున్నది:—

"కామన్వెల్తు రాజ్యాల సంబంధాలను వేగిరపడి ఒకపరిణతికి తేకూడదనీ, బ్రిటిషు ప్రభుత్వ అభిప్రాయాన్ని ఇతరులపై బలవంతంగా ప్రయోగించకూడదనీ మా అభిప్రాయం. ఆచరణీయమైన సహకార విధానాన్ని పెంపొందించడం ద్వారా వివిధ రాజ్యాల సంబంధాలు మరింత సన్నిహితం కాగలవని మా ఉద్దేశం. మన అభిప్రాయాలకు మనమే ప్రచారం సాగించి వాటినే అమలుపరచడం ప్రమాదభరితమైన విషయం"

"రాజునివాసం అధినివేశాలకు మారాలి"

అట్టావా, ఏప్రిలు 22:

సామ్రాజ్య సమావేశాలు ఒక్కొక్కసారి ఒక్కొక్కచోట జరగవచ్చునని ప్రధాని చర్చిల్ చేసిన సూచనపై వ్యాఖ్యానిస్తు "మాంట్రియల్ గెజెట్" బ్రిటిషురాజు ఒక్కొక్క అధినివేశ రాజధానిలో వరసప్రకారం నివసిస్తే బాగావుంటుందని సూచిస్తున్నది. రోజు లండనలో, కాన్బెరాలో, వెల్లింగ్టను, ప్రిటోరియాలలో కొన్నికొన్ని రాజులపాటు వుండాలని ఈపత్రిక సలహా.

"ఇండియాకు సెన్సార్ విధానం నిరర్థకం"

అమెరికన్ విలేఖరి వ్యాఖ్య

(ప్రత్యేకవిలేఖరి)

లండను, ఏప్రిల్ 22:

"భారతదేశంలో ప్రభుత్వసెన్సార్ విధానం నిరర్థకంగా పరిణమించింది." అని ప్రెస్టన్ గ్రోవర్ తెలియజేస్తున్నాడు ఇతడు సుప్రసిద్ధ అమెరికన్ విలేఖరి. భారతదేశంనుంచి ఇటీవలనే తిరిగివచ్చాడు. కామన్సుసభలో ఇండియామంత్రి ఎమరీ సెన్సార్‌విధానాన్ని గురించి చేసినప్రకటనను విమర్శిస్తూ ప్రెస్టన్ గ్రోవర్‌పై అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు.

భారతదేశంలోని బ్రిటిషుపత్రికా విలేఖరులు తెలియజేసిన ఆక్షేపణలను గురించి విచారణ జరుగుతున్నదని ఎమరీ కామన్సు సభలో ప్రకటించిన తర్వాత అమెరికనులు గూడా ఈ విషయమై కొన్నిముఖ్యమైన అభిప్రాయాలను అందజేశారు.

జాతీయపతాక ధారణం నేరంకాదు

హైద్రాబాద్ సింధ్, ఏప్రిల్ 22:

జాతీయ పతాకధారణం నేరం కాదని తీర్పు చెప్పుతూ సింధు హైద్రాబాదు సిటీమేజస్ట్రీటు సాహెబ్ అను కుర్రవానిని విడుదల చేసెను. జాతీయవారసందర్భంలో ఈకుర్రవాడు అరెస్టు చేయబడెను.



హెచ్. యం. యస్. 'విక్టోరియస్' 25,000 టన్నుల బ్రిటిషు విమాన వాహక నౌక

నరసింహపోరాటం

రాజ్‌కోట్, ఏప్రిల్ 22:

గిర్ అడవిప్రదేశంలో కంభా గ్రామ కాపురస్థుడొకడు సింహాన్ని ఎదిరించి తన సర్రాన్ని రక్షించుకున్నాడు.

నాలుగు సింహాలు అడవిలోదాటి తప్పి వచ్చినవి కాబోలు. అందులో ఒక సింహం ఈ గ్రామస్థుని ఇంటి కాంపౌండులోకి ప్రవేశించి, అక్కడవున్న సర్రంమీదికి దుముకబోయెను. ఇంతలో ఆతడు పడుకుని వున్నవాడు లేచి, తన ప్రక్కచుట్టుచుట్టి చేత బుచ్చుకుని సింగంమీదకు ఎగసెను. ఆకస్మాత్తుగా ఇంత పని జరిగేటప్పటికి బెదిరిపోయి సింహం పలాయన మంత్రం పఠించింది. సర్రం గ్రామస్థునికి దక్కిపోయింది. ఈ గ్రామస్థుని పేరు జీవామంజారియా.

బొంబాయిలో 100 కోట్లు నష్టం

భీమాకంపెనీల ఆందోళన

బొంబాయి, ఏప్రిల్ 22:

బొంబాయి రేవులలో రెండు ప్రేలుడు మందులవలన కలిగిననష్ట మహారమునుటచే, భీమాకంపెనీలకు చెందిన నిపుణుల సంఘము అధికారుల అనుమతిపొంది ఆప్రాంతాలను 2 రోజులు తణికీచేసెను. మొత్తం 3 చదరపుమైళ్ల మేర ఇండ్లన్ని కాలిపోయి అయినవి. ఇప్పటికిని కొన్ని నివురుకప్పిన నిప్పులు మూలలలోను, పడిన గోడలలోను సరకులలోను ఉండబట్టియే, ఒకేసారి 60 లేక డబ్బయి నిముసాలకన్న ఎక్కువ అక్కడ నిలుచుటకు వీలు లేకున్నది. ఈ మూడు చ॥మైళ్లలో అంగుళమైన విడువక గిడ్డంగులు కట్టబడినవి. బొంబాయికి దిగుమతి ఎగుమతుల సరకంతా అక్కడ నిలువ చేయబడి యున్నది. అందుచే భవనాల నష్టం కాక, వర్తక సామగ్రి నష్టం డాక్సు వెలుపల 50 నుండి 60 కోట్లు, డాక్సులోపలిది కలిపితే సుమారు 100 కోట్లవరకు నష్టం కలిగియుండును.

బ్రిటిషు, ఇండియను భీమా కంపెనీల వారందరు కలసి యీ నష్టం భరించుటెట్లు అని ఆలోచించుచున్నారు. భీమాపాలసీ నిబంధనలలో ప్రేలుడుమందుల కలిగే నష్టానికి పరిహారం కంపెనీలవారు యివ్వనక్కరలేదని యున్నది. కనుక, కంపెనీలు యిచ్చుటకు నక్కరలేదని ఒకవాదము చట్టంలో లేకున్న కంపెనీలపై నైతిక బాధ్యతయున్నది. కనుక, యిచ్చుకుంటేనే వాటికి గౌరవమని యింకొకవాదము, గలదు. ఈ రెండు వాదాలుకాక, మూడోవాదమేమంటే, మొదటి ప్రేలుడు డాక్సులో మంటల జ్వలితమయినా, రెండో ప్రేలుడుకల్ల కలిగిన మంటలే యెక్కువ వ్యాపించినవి. ఆ రెండోది ఒక నౌకలోని "అన్ ఫ్రెండ్లీ ఫైరు" అగ్నిప్రమాదం వలన కలిగినది. కనుక, కంపెనీలు పరిష్కార మివ్వవలసిన పూచీగలదని.

1914 లో యుద్ధసమయమున ఇంగ్లాండులో యిట్టిప్రమాదం సంభవించినపుడు నష్టం ప్రభుత్వంవారే భరించిరి. కనుక, యిపుడు ఇండియాప్రభుత్వంవారు పెట్టుకోవాలనియు, లేకుంటే ఈనష్టం భరించలేక చిన్నభీమాకంపెనీలు మూసివేయవలసి వచ్చుననియు ఎంచుచున్నారు.

వైస్రాయిగారు యీపూటికి త్వరలో రానున్నారు. అపుడు భారతీయవర్తక సంఘం అధ్యక్షులును, యూరోపియను వర్తకసంఘాధ్యక్షులును వారిని జూచి ఈ విషయం చర్చింతురని హిందూవిలేఖరి వ్రాయుచున్నాడు.

బొంబాయిహారుల సహాయనిధికి యింతవరకు రూ 10,00,000 వసూలయింది. శనివారం వరకు స్థిరస్వాసు ఉద్యోగులు పని చేయుచునే యున్నారు.

శుక్రవారం ఆసరికి 318 నశించినట్లు రూఢిగ లెక్కించబడెను. ఆ ప్రాంతాలు రూపుమాసిన కళేబరాలనేకం దొరికినవి. కంపు మిక్కుటముగ నున్నందున త్వరగ దహనం చేయబడుచున్నవి.

మరికొన్ని బంగారు ఇష్టికలు వివిధ ప్రాంతాలలో పడినవి దొరికినవి. హోయ కార్యములు ప్రారంభమయినవి. నగరంనుండి పంపివేయుటగూడ ప్రారంభమయినది.

మార్షల్సులో కొత్తదీవుల ఆక్రమణ

అమెరికా నౌకాదళ చర్య

వాషింగటన్, ఏప్రిలు 22: అమెరికా నౌకాదళాలు, మార్షల్సులో ఎరిటబ్, జోర్ అను కొత్తదీవులను ఆక్రమించి అక్కడ అమెరికా రాజ్యాధికారము నెలకొల్పినదని నౌకాప్రకటన దెలుపుచున్నది. ట్రక్‌మీదను, యితర మార్షల్సు దీవులమీదను విమానదాడులుకూడా జరిగెను. రాయిటర్.

అసలు నిజం ఏది?

రాయిగారికి గురుస్వామిగారి సమాధానం

ఢిల్లీ, ఏప్రిల్ 22:

ఎం. ఎన్. రాయిగారు ప్రభుత్వం వారివద్ద నెలకు రూ 13000 కాగ్మశులలో యుద్ధప్రచారానికిగాను పుచ్చుకుంటున్నారను విషయం తనకేమి తెలియదని జమ్నాదాసుమెహతాగారు ప్రకటించియుండిరి. దానిపై రాయిగారు మెహతాగారితో మాట్లాడనిది ఏమిచెప్పలేనంటు, మెహతాగారు అమెరికాలో నుండగా మదరాసు నుండి వారిప్రకటన ఎలా వచ్చిందని సందేహించుచున్నట్లు ప్రకటించిరి.

మదరాసు, ఏప్రిలు 21:

ఎస్. గురుస్వామిగారు, తాము మెహతాగారిని బొంబాయిలో సాగనంపినపుడు 6 వ తేదీన వారా ప్రకటన యిచ్చియుండగా, మదరాసుపత్రి 15 వ తేదీన పత్రికలలో ప్రకటించి తరనియు, అలస్యానికి అదే కారణమనియు తెలిపిరి.

ఎమరీమంత్రిఅసమర్థత

"డెయిలీవర్కర్" విమర్శ

[ఒకస్వీయప్రత్యేకవిలేఖరి]

లండను, ఏప్రిల్ 22:

"ఇండియామంత్రిగా పనిచేయడానికి ఎమరీగారు ఏమాత్రం పనికిరారని పెథిక్ లారెన్స్ ప్రసంగించాడంటే బ్రిటన్‌లోని లక్షలాది ప్రజల మనోభావాన్ని ఆతడు ప్రకటించాడన్నమాట. ఇండియాపట్ల ఎమరీ అనుసరిస్తున్న విధానం కారణంగా తమ ఆశయాలకే భంగం వాటిల్లుతున్నదని బ్రిటిష్‌ప్రజల ఉద్దేశం" రాజకీయ ప్రతిష్టంభనను పరిష్కరించాలనే ఉద్దేశం లేనందునకారాగారబద్ధులైవున్న కాంగ్రెస్ నాయకులపై ఎమరీమంత్రి అనవసరపు ఆరోపణలను సైతం చేస్తున్నాడనీ, ఈ ఆరోపణలు రుజువు కాలేదనికూడా ఈ పత్రిక వ్రాస్తున్నది.

ఉత్తరహునానులో జపాను విజృంభణ

చెంగ్‌చో జంక్షనుమీద దాడి

చుంకింగ్, ఏప్రిలు 21:

ఉత్తరహునానులో పెపింగ్‌హాంకో, లుంఘాయి రైల్వేల జంక్షను స్థలమైన చెంగ్‌చోను జపానుసేనలు తిన్నగా చుట్టముట్టుతున్నవి. శతఘ్నుల గుండ్లవర్షమును మరుగుచేసుకొని శత్రువు ముందుకు వస్తున్నాడు. చెంగ్‌చోనుండి తప్పించుకొనిపోయేందుకు నైరుతిభాగమున గల ఒక విస్తీర్ణమైన మార్గమును ఆక్రమించుటకు శత్రువు ప్రయత్నిస్తున్నాడు. చైనాసేనలు తీవ్రప్రతిఘటన సాగిస్తున్నవి. మూడురోజుల పాటు పోరు జరిగిన మీదట శత్రువు ఆనగరం ఉత్తరమున దక్షిణమున తూర్పున కొన్ని స్థావరములను పట్టుకొనగల్గెను. ఇంకా చైనీయుల కళేబరాలే యుండే పీపింగ్ హాంకో రైలు మార్గములోని 160 మైళ్ల భాగమును పట్టుకొను ఉద్దేశంతో జపానుసేనలు యీ కొత్త విజృంభణను ప్రారంభించినట్లు దోచుచున్నదని చైనా అధికార ప్రకటన దెలుపుచున్నది. (రాయిటర్)

స్వీడనుకు హెచ్చరిక

సోవియటురష్యాకూడ చేరినది

స్టాక్‌హోమ్, ఏప్రిల్ 22:

బాల్టిక్‌సీలోనుండి జర్మనీకి ఎగుమతి చేయరాదని స్వీడిషుప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ బ్రిటను,అమెరికాలు స్వీడనుకుపంపిన హెచ్చరికయందు సోవియటు రష్యాకూడ చేరినదని తెలియుచున్నది. అమెరికా బ్రిటనులు హెచ్చరిక పంపదేసిన కొలది రోజులకు రష్యా ప్రభుత్వం గూడ అదే మాదరి హెచ్చరికను స్వీడనుకు పంపింది. కాని దీనిగురించి ఎక్కువ వివరములను మాత్రం తెలుపలేదు.

కొహిమాపోరాటము ఒకేతీరుగా జరుగుతోంది

ఇంఫాల్‌రంగంలో మిత్రసేనలస్థితి బాగుపడింది

బిషణ్‌పూరురంగంలో భీషణసంగ్రామం

న్యూఢిల్లీ, ఏప్రిలు 22:

మూడురోజులుగ కొహిమాకై పోరు ఒక్కతీరుగా నడుస్తోంది. కొహిమా సైనికుల వీరగాథ ప్రమోదకథగావచ్చు. ముట్టడి తప్పించి, మిత్రసేనల రక్షించకమునుపే, పట్టణంలోకి ప్రవేశించాలని శత్రువు అహోరాత్రాలు తంటాలుపడుతున్నాడు. 12 రోజులుగ బ్రిటిషువీరులు, అసంఖ్యాకమైన శత్రుసేనల నిలవరించి దిమ్మతిరిగే దెబ్బలకు తట్టుకొని ఖ్యాతిగాంచారు. అట్టి వీరులకొంత విశ్రాంతి నివ్వటానికి ఇవాళ వుదయం ఒక పంజాబీసేన బయలుదేరింది.

శత్రుసేనావాహినులు తరంగాలుగా వచ్చిపడుతున్నయి. శత్రుపైనికాధికారు లిద్దర్ని మనరక్షణల భగ్నంచేసి రానిచ్చాం. వారిచేతుల్లో కత్తులున్నయి. రానిచ్చి మన ఫిరంగుల పనచవిచూపించి, అపై యమపురి కంపించాం. కొహిమా డెప్యూటీ కమిషనరు ముట్టడిలో చిక్కుపడిపోయాడు. ఆతని (బంగాళా) మట్లా మధ్యలో వున్నయి. ఇక్కడ కొన్నిరోజులుగ ప్రళయంగా యుద్ధం జరుగుతోంది. అందుకల్ల దీన్నివదలి వెనక్కు పోవలసి వచ్చింది. ఇతనిపేరు పాసీ, 1919 లో అస్సాం వచ్చాడు. నాగా జాతి అభ్యుదయానికి పదేళ్లు పాటు పడ్డాడు. ఇతను ఎరగని గట్టగాని మిట్టగాని లేదు. అందుకోసమే, ఎవర్కైనా దారితెలియకపోతే 'పాసీని అడుగండి'

(2-వ పేజీ చూడుడు)

పావురాళ్ల కాలనీ

కరాచీపురప్రముఖుల యత్నం

కరాచి, ఏప్రిల్ 22:

నగరంలో గల పావురాళ్లన్నిటికీ నివాసయోగ్యంగా ఒక స్థావరాన్ని కల్పించడానికి పురప్రముఖులు సన్నాహపడుతున్నారు. అనేక కంపెనీ భవనములలో పబ్లిక్‌కన్వేనీలలో పావురాళ్లు గూళ్లుకట్టి నెలవులు ఏర్పరచుకునినానాహైరానూ చేస్తున్నవి.

కాంతిప్రసార సాధనముల ద్వారా పావురాళ్లను వాటి తాత్కాలికమైన నెలవులలోనుంచి తరిమివేసి ఒక నిర్ణీత స్థావరంలోకి వాటిని చేర్చడానికి ప్రయత్నం జరుగుతుంది. ఆ స్థావరానికి తప్ప ఈ పక్షులు మరే చోటికి వెళ్లినా సరే, అక్కడా కాంతిప్రసార సాధన ప్రయోగం వుండనే వుంటుంది.

పావురాళ్ల కొత్త కాలనీలో ఆహారం పెట్టి పెడతారు. పక్షులను ఆకర్షించడం కోసం ఇదొక ఉపాయం.

ఈ పావురాళ్లకు మంచి శిక్షణనిచ్చి వాటిని వార్తాహరులుగా తయారుచేయవలెనని కూడా సంకల్పం కద్దు.

రాజకీయఖైదీలు తప్పించుకొనుట

కొల్హాపూరు జైలునుండి 6 గురు రాజకీయఖైదీలు చూరుపెంకులు తీసేసి బయటగోడకు కన్నంచేసి తప్పించుకు పారిపోయిరి.

హోమ్యోపతిక్
గ్లాబ్యూల్సు
భారత్ హోమ్యోఫార్మశీ
పోస్టుబాక్సు-88. లక్నో

నోటీసు

మద్రాసు స్మాల్ కాజ్ కోర్టు
S. C. 693/1944

వాది:—సి. కుమారస్వామి నాయుడు అండ్ సన్సు.

ప్రతివాది:— దుర్గా ప్రెస్ తరఫున ప్రొప్రైటరు పి. వెంకటరత్నంనాయుడు.

పై దావా రు 34-7-0 ఖర్చులతో రాబట్టుకొనుటకు చేయబడి 2-వ జడ్జీగారి యెదుట 28-4-44 తేదీ విచారణకై వాయిదా వేయబడినది. ఆ రోజు ప్రతివాది హాజరు కానిచో అతని పరోక్షమున దావా పరిష్కరింపబడును.

జాకోబ్ అండ్ రతన్,
వాదితరఫు కౌన్సెల్.

టెండరు నోటీసులు

గుంటూరు మ్యునిసిపాలిటీలో 1944-45 సంవత్సరమునకు చెయ్యవలసిన రోడ్లమరమ్మతుపనులకు సీలు వేయబడినటువంటి టెండర్లను యీ దిగువ సంతకము చేసినవారు తమ ఆఫీసులో 2-5-44 మంగళవారం మధ్యాహ్నము 12 గంటలవరకు తీసుకొనెదరు. ఫారము 1-కి రు 3-0-0 చొ॥న టెండరుఫారములు యీ దిగువ సంతకము చేసినవారివద్దనుంచి కొని సదరు ఫారముల మీద టెండర్లు దాఖలు చెయ్యవలెను. టెండరుడిపాజిట్టు రు 1200-0-0. రోడ్లపనులను గురించిన వివరములు, మరతులువగైరా ఆఫీసు వుండే యేరోజునైనా మ్యునిసిపల్ యింజనీరుగారివద్దనుంచి పొందవచ్చును. ఆరోజున మధ్యాహ్నము 0-15 నిమిషములకు టెండరు దార్లు సమక్షములో టెండర్లు విప్పబడును.

మ్యునిసిపల్ ఇంజనీరు ఆఫీసు, గుంటూరు, 17-4-1944
వే. కోదండరామరెడ్డి, మ్యునిసిపల్ యింజనీరు, గుంటూరు మ్యునిసిపాలిటీ.

ఆంధ్రయూనివర్సిటీ

నోటిఫికేషను

మచిలీపట్టణము సెంటరులో యిటీవల పార్టు II తెలుగులో యింటర్మీడియట్ పరీక్షకు హాజరయిన అభ్యర్థులకు యిందుమూలమున తెలియపరచునదేమనగా, ఆన్సరు పేపర్లు పంపునప్పుడు, పార్టు II తెలుగు - ఫస్టు పేపరు (నిర్ణయించిన పరీక్షా గ్రంథములు) ఆన్సరుపేపర్లు పోయినందున సదరు అభ్యర్థులు ఆ పేపరులో అదే సెంటరునందు 8-5-1944 సోమవారం ఉదయము 10 గం॥ల నుండి 1 గం॥ వరకు తిరిగి పరీక్షింపబడుదురు.

(అనుమతిని)
కే. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రారు.

యూనివర్సిటీ ఆఫీసు, గుంటూరు 21-4-44

ఇండియన్ బ్యాంక్,
లిమిటెడ్.

సీజన్ డిపాజిట్లు

రు. 10,000 అంతకు పైబడిన మొత్తములు యిప్పుడు దిగువ తెలిపిన వడ్డీరేటుకు తీసికొనబడును.

3	నెలలకు సం॥ నకు	2%
4	,, ,,	2¼%
5	,, ,,	2½%

అటువంటి డిపాజిట్లు 1944 సెప్టెంబరు 15-వ తేదీ తరువాతనుండి అనుమతింపబడవు.

ఎన్. గోపాలయ్యర్,
కార్యదర్శి.



బర్మా యుద్ధవార్తలపై సెన్సారు పద్ధతి

సింహళం, ఏప్రిల్ 22:

బర్మా యుద్ధాన్ని గూర్చి తాము వ్రాసిన వార్తలు ఆపివేయబడినవని 5 గురు విలేఖరులు తమ పత్రికాధిపతులకు మొరలిడుచున్నారు. యుద్ధం ముమ్మరంగా జరుగుచున్నప్పుడు వివరాలు తెలపటం క్షేమప్రదంగాదు. అది శత్రువుకు తోడ్పడినటే అవుతుంది అందువల్ల సెన్సార్లు అక్షేపణీయమైన యంశాలను మాత్రమే కత్తిరించారు. ఆరు సెలలనుంచీ గూడా యుద్ధరంగంలో ముమ్మొనకు గూడా పోయి వార్తల సేకరించటానికి, విమానాలు, ఇచ్చారు. శిబిరాలనుంచి వార్తల పంపటానికి అనేక హంగులు, సౌకర్యాలు గూర్చారు. అగ్నేయ ఆసియా కమాండు సింహళానికి రావటంతో ఈ సెన్సారు బాధ్యత మా నెత్తినే వేసుకున్నాం 14-వ సేన శిబిరంలో గూడా సెన్సార్లను పెట్టాం. అక్కడా, ఇక్కడా గూడా మంచి వేగంగ వార్తల నందుకోగల వైర్లెస్ ట్రాన్స్ మిటర్లను ముఖ్యంగా వీరికోసమే సెలకొల్పుతున్నాం. ఏ వార్తలైన తగ్గిస్తే మిలిటరీ అవసరాలను బట్టే తప్ప వేరే కారణా లేమీలేవని ఆగ్నేయ ఆసియా కమాండు ప్రకటన తెలుపుతోంది.

బర్మాకు రూపాయి స్వాతంత్ర్యం ఇచ్చేశారు!

జపానువారు తమకు ఇచ్చింది పదకొండు స్వాతంత్ర్యమేనని బర్మీయులిప్పుడే గుర్తిస్తున్నారు. ఇంకా ఇది పోను పోను మరీ కనాకష్టమై పోతుంది. వీలైనప్పుడు బర్మా పరిపూర్ణస్వాతంత్ర్యదేశ మవటానికి బ్రిటిషుప్రభుత్వం తోడ్పడుతుందని 1943 ఏప్రిల్ 18 వ తేదీన బర్మా కార్యదర్శి చేసిన వాగ్దానం నీరుపోలేదు. ఇది రూపాయికి రూపాయిస్వాతంత్ర్యం కాదూ, అని సిమ్లానుంచి ప్రభుత్వప్రకటన అడుగుతోంది.

ఎవరీ టోజో

టోజో నామధేయుడొకడు మనకు చిక్కొండల్లో ఖైదీగా చిక్కాడు. ఇప్పుడు తనవారిపైకే మన గుర్కా దళాన్ని నడిపిస్తున్నాడు. వాడి వైఖరిఅంతా అచ్చు పిగ్మాలాలకం. 17 వ సేన ఇంటి ముఖం పట్టినప్పుడు రెండుసార్లూ, ఇంఫాల్ దగ్గర కొండపైకి ఒకసారి, మొత్తం ఇంతవరకూ మూడుసార్లు తన వారిపైనే కత్తిదూశాడు.

బీహారు గవర్నరు ధీమా

వాణ్ణి మనం రానిస్తామా, 'వాడికన్న మనమే మూర్ఖులయి వాణ్ణి అణచెయ్యాలా' అని బీహారు గవర్నరు మూడీ గవర్నరు వుద్యోగాంతాన జరుగుతూన్న రాష్ట్రీయ యుద్ధసంఘసభలో అన్నాడు: మన దేశంలో శత్రువు అడుగుపెట్టిన మాట నిజమే అయితే మన రక్షణ ఒక్కతీరుగా లేదుగా. బలమైన స్థానాలన్నీ మన చేతుల్లోనే వున్నాయి. వుంటాయి. వాడుదూసుకు వచ్చినా వాడికి స్పష్టయిలు అందొద్దూ. ఆగ్నేయ ఆసియాఖండం 2,500 మైళ్లు విస్తరించింది. ఈ రంగాన వాడి అంతు కనుక్కోటానికి మన ఆగ్నేయ ఆసియా కమాండు సింహళంవెళ్లి కూర్చుంది. ఇక ఎన్నిపుకార్లు గాలిలో తిరిగినా కలకత్తా వారికేం భయంలేదు. అస్సాంవాసులంతే కన్నా భయపడటం లేదు!

పుఖావో ప్రాంతాన మిత్ర వైమానికుల ప్రతాపం

ఇంఫాల్‌కు ఈశాన్యంగ పుఖావో లోయలో ఒక శత్రుదళం పోతోందని మార్చి 29-వ తేదీ ఒక వార్త వచ్చింది మన వైమానికు లీ కబురు వినటంతోనే ఆదర బాదరగా బయలుదేరి తన విమానమైనా సరే గాకపోయినా సరే ముందు వెళ్లి ఎక్కికూర్చున్నారు. కెట్లు, పుట్టలూ దాటి, బయిట్లూ పొలాలు దాటిపోయి క్రిందుగా ఎగిరారు. దుమ్ము తెరలు తెరలుగ పూరికే లేచి పైకివచ్చింది సర్వమైన లక్ష్యాలేమీ కనిపించలేదు. శత్రువు పాదచారులు మాటుకు పారిపోయాడు. చీకటి పడిపోయింది. కన్నూమిన్నూ కనిపించలేదు. మన వైమానికులు దీపాలు వేసి ఎక్కడ బాంబులు వేస్తున్నామో చూసుకున్నారు. ఫలితం శూన్యమేనా అనిపించింది. కాని కొంతసేపటికి శత్రు సంచలనం ఆగిపోయిందనీ వార్త వచ్చింది. సన్నిగం కొండపై 227 మంది శత్రుసైనికులూ, వుద్యోగులూ బలి అయ్యారని తెలుసుకున్నాం అని ఈ ప్రాచ్య వైమానిక కేంద్ర ప్రకటన చెబుతోంది.

స్పెయిన్, టర్కీలతో మిత్రరాజ్య మంతనాలు

కార్డెల్ హుల్ ప్రకటన

వాషింగ్టన్, ఏప్రిల్ 21:

స్పెయిన్, టర్కీ దేశములతో అమెరికా, బ్రిటిషుప్రభుత్వాలు సంప్రదింపులు జరుపుచున్నవని అమెరికా విదేశాంగ మంత్రి కార్డెల్‌హుల్ నేడు ప్రకటించెను. జర్మనీకి క్రోమ్ సప్లయి అగిపోయే విషయమై పత్రికలలో ప్రకటితమైన వార్తల కన్న తనకు విశేషమేమీ తెలియదనెను.

సెబాస్టపోల్ పై ఫిరంగిగుండ్ల వర్షం

మధ్యయూరప్ సింహద్వారంవద్ద మాన్‌స్టర్ నేవల మొండిపోరు

మాస్కో, ఏప్రిల్ 22: —

సెబాస్టపోల్ లోని అక్షరాజ్య బలములపై యథావిధిగా సోవియట్ ఫిరంగులు అగ్నివర్షం కురిపిస్తున్నవి.

స్లోనిస్లావ్ వద్ద లోవ్ (పోలండు), జెలొస్లావేకియాల సింహద్వారం వద్ద కార్పేతియన్ రక్షణశ్రేణిని కాపాడే నిమిత్తం అయిదురోజులనుండి అమిత గట్టి పట్టుదలతో మాన్‌స్టీను తీస్తూవున్న ఎదురు దెబ్బల తీవ్రత ఇప్పటికీ తగ్గలేదు.

ఈతావులో జర్మనుల నిరోధం సడలిందంటే దక్షిణ పోలండులోకి, మధ్య యూరప్‌లోకి రష్యను సేనావాహినికి రాజమార్గం యేర్పడగలదు. అందుచేతనే శత్రునిరోధంలో ఇంత తీవ్రత, రష్యన్ జనరల్ జుకోవ్ ఈమణ్ణాత్రం జంకులేక శత్రు ఉద్యమాన్ని ఇంతవరకు జయప్రదంగా ఎదుర్కొంటున్నాడు.

ఎస్టోనియాలోని చమురు బట్టీలపై దాడులు జరిగినవి. లక్ష్యములపై కొన్ని నూటి దెబ్బలు పడినవి. మంటలు రేగినవి. ఈ బట్టీలలో జర్మనులు 1,50,000 టన్నుల చమురు ఏటేటా తీస్తున్నారని తెలుస్తున్నది. వీటిని వదలివెళ్లేముందు, రష్యనులు ధ్వంసంచేసి వెళ్లారు. జర్మనులు మళ్లీ వాటిని మరమ్మతు చేయించుచున్నారు.

అన్ని రంగములలో కలిసి నిన్న 87 జర్మను టాంకులు నాశనమైనవి, 54 శత్రు విమానాలు కూలినవి.

భారత క్షామ నివారణకు లండనునుంచి సహాయం

లండను, ఏప్రిల్ 21:

క్షామపీడిత ప్రాంతాల్లో పంచిపెట్టగలందులకుగాను లండనులోనున్న ఇండియన్ రిలీఫ్ కమిటీవారు శ్రీమతి విజయలక్ష్మీ పండిటుగారి పేర రు 20 వేలను పంపినారు.

కొహిమా పోరాటం

1 వ పేజీ తరువాయి

అని ఒకనడి అయిపోయింది. ఇక్కడ సేనలతోపాటు ఇతడు ఈ మట్టిలో నానా అవస్థలు పడుతున్నాడు. కొంత కాలంక్రితం మనవశమైన ప్రాంతాల్లో మనవారిప్పుడు దిటవుపరచుకుంటున్నారు తమ స్థానాలను అభివృద్ధిపరచుకున్నారు ఇప్పుడు పరిస్థితులు కొంచెం మన కనుకూలంగానే మారినయి.

ఇంతవరకూ శత్రువుపొందిన నష్టాలు లెక్కకు మించినవి. మనకూ తక్కువ నష్టంకలుగలేదు. ఒక సేనలో నలుగురు మట్టుకు మనకు దక్కారు. రక్షణాశ్రమాల్లో పడిపోయిన క్షత గాత్రులను రాత్రనక, పగలనక శత్రుఫిరంగిబారికి వెరవక, శీతోష్ణాలను చదకనూనక భారతీయవైద్యులూ బ్రిటిషు వైద్యులూ అమూల్యమైన సేవ చేస్తున్నారు. 6 వేల అడుగుల ఎత్తుకొండపై అర్ధరాత్రి చలిబాధ ఎల్లాగుంటుందో వూహించుకోండి. ఈ మహాత్కార్య నిర్వహణలో ఇద్దరు భారతీయవైద్యులూ ఇద్దరు ఇతరులూ ప్రాణాలను నష్టించారు. ఇంకొక డాక్టరు గుండెలో గుచ్చుకుంది. ఒక చెంచా ఇతని ప్రాణాన్ని కాపాడిందట.

బిషన్‌పూరురంగంలో భీషణ సమరం

బిషన్‌పూరుకు పశ్చిమాన టిడ్డిం రోడ్డున ఒక కొండవుంది. దాని ఎత్తు 5000 అడుగులు. పేరు హాంప్టన్. ఇక్కడికి పశ్చిమంగా సిల్చార్‌కుపోయే రోడ్డు కనిపిస్తూవుంటుంది. 2 వేల అడుగుల ఎత్తుకు మన టాంకులు ఎక్కినయి. నిన్నరాత్రి 9½ గంటలకు శత్రువు యుద్ధం ప్రారంభించాడు. ముష్టాముష్టి, బాహాబాహీ పోరు సాగింది. పదాతిదళానికి శత్రువునికి కపిపించటానికి టాంకులు దీపాలు వేసినయి మరఫిరంగుల మ్రోతలు మారుమ్రోగినయి. 25 మంది శత్రువులు నిహతులయ్యారు. శత్రువు తిరోగమించాడు.

ఇతరరంగాల యుద్ధం

ఇంఫాల్‌కు ఈశాన్యాన మిత్రసేనల స్థితి బాగుపడింది. శత్రువుకు హెచ్చునష్టం కలిగింది. మోరాంగ్ లోయలో నాగాజనుకు దక్షిణంగా శత్రువులను కెట్టివేశాం. శత్రుప్రతిఘటనకూడా ఏ మంత తగ్గలేదు. ఉభయులూ ఫిరంగులతో జబులు చెప్పుకుంటున్నారు.

సోవియటు సంధి షరతులు

1 వ పేజీ తరువాయి

ఈ షరతులకు ఫిన్నిషు ప్రభుత్వం ఏప్రిల్ 19 వ తేదీన సమాధానము పంపింది. సోవియటుప్రభుత్వం యుద్ధవిరామ ప్రసంగాలు ముగిసిపోయినవని జబులుపుతూ ఇలా ప్రకటించింది: "ఫిన్లాండుకు నేడు నిజంగా స్వాతంత్ర్యం లేదు. జర్మనుల నాదేశంలోనుంచి వెళ్లగొట్టి, ఫిన్లండుయొక్క స్వాతంత్ర్యాన్ని పునరుద్ధరింపవలసి వుంది." రూటరు

పసిఫిక్‌లో అమెరికన్ విమాన బలాధిక్యత

ఎక్కువైనా 1000 విమానాలు దాడిజరపగలవట!

వాషింగ్టన్, ఏప్రిలు 23:

అమెరికన్ నౌకా రక్షణ విమానశాఖ ప్రతినిధి లీయర్ అడ్మిరల్ ఆర్థర్ రాడ్ ఫోర్డు ఇలా తెలియజేస్తున్నాడు:

"పసిఫిక్ రంగంలో అమెరికన్ నౌకాబలానికి విమానవాహక నౌకలద్వారా ఇంచుమించు ఏశత్రుస్థానంపైనగాని 1000 విమానాలతో దెబ్బతీయగలిగిన శక్తివుంది. జపాన్ సముద్ర తీరాలపైనే అమెరికను విమానాలు విధ్వంసక దాడులు జరపగల సమయం ఆసన్నమవుతున్నది"

అక్షరాజ్యాలకు క్రోంసప్లయి

ఆపుదల చేయటర్కీ నిర్ణయము

లండను, ఏప్రిలు 21:

జర్మనీకి తదితర అక్షరాజ్యాలకు టర్కీ క్రోమ్‌సప్లయి రాత్రి 7 గంటలనుండి ఆగిపోయిందని టర్కీ విదేశాంగమంత్రి శాసనసభలో ప్రకటించెను.

ఆంగ్ల-టర్కీ జపంబడిక ప్రకారం టర్కీ తటస్థరాజ్యం కానేరదు. బ్రిటనుకు టర్కీ మిత్రరాజ్యమే అయింది. ఆ పందర్భాన్నిబట్టే క్రోమ్ సప్లయికి సంబంధించి, ఇంగ్లండు టర్కీని మిత్రరాజ్యంగా ఎంచి విజ్ఞప్తి చేసింది. అందుచేతనే తటస్థరాజ్యాన్ని బ్రతికూలుకున్నట్లుగా బ్రిటన్ టర్కీని వేడుకోవలసిన పనిలేకపోయింది. అమెరికా బ్రిటనులు తనకు మిత్రరాజ్యమనే దృష్టితోనే టర్కీపైతం వాటి విజ్ఞప్తులను పరిశీలించిందని టర్కీ విదేశాంగమంత్రి నెల్లడిజేసెను.

అసలీ క్రోమ్ సప్లయి అగ్రిమెంటు బ్రిటన్ అంగీకారంతోనే 1943 జనవరిలో అమలులోకి వచ్చిందనీ, అంతకు పూర్వం క్రోమ్ సప్లయి కంతటికీ వుండిన బ్రిటిష్‌సత్తా 1942 ఆఖరుకు అంతమైపోయిందనీ ఆయన అదే ప్రకటనలో తెలియజేసెను.

'రుమేనియనులు తెలివైనవారైతే...'

కార్డెల్ హుల్ సూచన

వాషింగ్టన్, ఏప్రిల్ 21:

సాధ్యమైనంత త్వరలో రుమేనియా జర్మనీతో తెగతెంపులు చేసుకోవడం మంచిదనీ, తెలివైనవారైతే రుమేనియనులు అపనే చేస్తారనీ అమెరికా విదేశాంగ మంత్రి కార్డెల్‌హుల్ నేడు ప్రకటించెను: రుమేనియాకు అనుకూలమైన సంధిమరతులనే రష్యా సూచించెనుగదా? అని పత్రికా విలేఖరు లడిగిన ప్రశ్నకు, ఆవార్తపై తాను ఏమి వ్యాఖ్య చేయదలచుకోలేదని ఆయన చెప్పెను.

శత్రుస్థావరాలపై విమానదాడులు

4500 టన్నులకుపైగా బాంబులు వేయబడెను

లండను, ఏప్రిలు 21:

బ్రిటిషు బాంబరు విమానాలు నిన్న రాత్రి అధికసంఖ్యాకముగా జర్మనీ, బెల్జియము, ఫ్రాన్సులయందలి శత్రురైల్వేలయ్యలను దాడిగావించెను. కొలోనుమీదకూడా ఉగ్రముగా బెబ్బతీసెను. మనవిమానాలు కొలోనుపైనుండి బెల్జియము ఫ్రాన్సులలోని రైల్వేలయ్యలమీదకు 4500 టన్నులకుపైగా బాంబులు కురిపించినవి. నెరుకచేసిన గరిష్టపరిమాణంకంటె నిన్నటిరోజున 500 టన్నులు ఎక్కువగా వేయబడెను. పొగ దట్టముగా క్రమ్ముకొనిపోయినందున కొలోను పట్టణం సరిగా కన్పించలేదు. మంటలు చాలాసేపు యీవాళ ఉదయం కూడా కన్పించెను. రాయిటర్.

అమెరికా ఆయుధాలను తగ్గించుకొనుటకు అంగీకరింపదు

వాషింగటన్, ఏప్రిలు 22:

"సంగ్రామం ముగిసి, శాంతి నెలకొనిన పిమ్మట అమెరికా తిరిగి తన ఆయుధాలను తగ్గించుకొని తొలిరోజుల దుర్బలస్థితికి మరలుచుందనుకోవడం పొరబాటు. అట్టి పొరబాటుచేసి, అమెరికాయొక్క రక్షణను ప్రమాదపరచుకొనటకు అమెరికను ప్రజలు అంగీకరింపరు. బ్రిటను, రష్యా, చైనాలు గూడ అట్టి ధోరణులోనే వుంటాయి" అని అమెరికను "ఆర్మీ అండ్ నేవీ" అనే పత్రిక వ్రాసింది.

మిత్రనౌకాబల సమీకరణ

1 వ పేజీ తరువాయి

ప్రపంచంలో ఏజాతీ, ఏజాతులకూటమిగానీ ఇంకటి బ్రహ్మాండమైన నౌకాబలాన్ని ఇంతవరకూ సమకూర్చలేదనీ, దీని ప్రభావం సర్వం, పశ్చిమంనుండి జర్మనీని మిత్రబలములు అడకత్తెరలో పోకవలె నొక్కివచ్చుటగాని, శత్రువును తెలివిరాదనీ నేడు చికాగోనగరంలో ఒక వ్యాపారమండలిసభలో అమెరికాయుద్ధోత్పత్తిసంఘాధ్యక్షుడు డొనాల్డ్ నెల్సన్ ప్రకటించెను.

ఇప్పటికే 20,000 నౌకలు సిద్ధమైనవి. నిర్మాణకార్యక్రమం పూర్తిఅయ్యేసరికి పైవ్యాలను దంపేటందుకు వినియోగించే నావలు 80,000 తయారవుతున్నవి. దీనితోడు అద్భుతమైన కవచంగా విమాన బలమున్నది. ప్రపంచంలో కల్లా ఇవే మొదటిరకం విమానాలు. అమెరికాసైన్యం బ్రిటను, అమెరికాల విమానబలంకలిసి పనిచేసి దండయాత్రను సాగింపగలవని నెల్సన్ తెలియజేసెను.

అమెరికను టాంకులు సైతం అమోఘంగా యుద్ధభూమిలో పనిచేయగలవని నెల్సన్ ప్రకటించెను.

దండయాత్ర విన్యాసాలు

ఇంగ్లండులోని అమెరికన్ బలములు దండయాత్ర విన్యాసాలు జరుపుకున్నవి. మధ్యధరా సముద్రంలో, పసిఫిక్ రంగంలో అమెరికనులు గొప్ప అనుభవం గడించిరని విన్యాసములలో వారు చూపిన నేర్పువల్ల విదితమైనది.

ఇటలీలో కొత్తప్రభుత్వం

చేపల్స్, ఏప్రిల్ 21:

మార్షల్ బడోలియో కొత్తప్రభుత్వం నెలకొల్పెను. దీనిలో 6 ఇటలీ ప్రజాపక్షముల ప్రతినిధు లున్నారు. ఒక కమ్యూనిస్టుపార్టీ నాయకుడు పాల్మిరో టోగ్లియాట్ మంత్రులలోఒకడు. కార్స్టాన్జా ఒక మంత్రి. చిరకాలంగా ఈయన ఫాసిజమును ఎదిరించి ఆందోళన సాగించెను.

చటారీ నవాబు ఉద్యోగం పొడిగింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:

నైజాంప్రభుత్వం ప్రధానమంత్రిగనున్న చటారీనవాబుగారి ఉద్యోగకాలం మరి యొకవత్సరం పొడిగింపబడెనని నమ్మకముగ తెలియవచ్చినది. అసలు వారి ఉద్యోగకాలం రాబోవుజూలైలో ముగియవలసి యున్నది. స్వ. వి.

లండన్ బస్‌సమ్మె ముగిసింది

లండను, ఏప్రిల్ 22:

లండన్ బస్‌సమ్మె నేడుదయం ముగిసినది. కాని మధ్యాహ్నం ఒక డిపోవద్ద కండక్టర్లు డ్రైవర్లు పని మానివేయుట వలన సమ్మె మళ్లీ ప్రారంభమైనది. రాయిటరు

'మేజస్ట్రేట్ యోచన చేయక ఉత్తర్వుపై సంతకం పెట్టెను'

డిటెన్యూ కేసులో హైకోర్టు నిర్ణయం

తగిన యోచనలేకుండా నిర్బంధపు టుత్తర్వుపై మేజస్ట్రేటు సంతకంపెట్టెను. కనక ఆ ఉత్తర్వు చట్టవిరుద్ధమని నిర్ణయించి జెర్రాల్డ్ ఫ్లిప్పర్ కె.ఎ. గోఖలేగారిని విడుదల చేయవలసిందని బొంబాయి హైకోర్టు ఫుల్ బెంచి న్యాయమూర్తులు నేడు ఉత్తర్వుజేసిరి.

అరెస్టువారంటు ఫారంమీద గోఖలేగారి పేరున్నదిగాని, లోపల అక్షరాలు ఇతరుల పేర్లన్నీ ఉదాహరించబడినవి. అందుచేత ప్రత్యేకంగా గోఖలేగారి నిర్బంధంయొక్క ఆవశ్యకతను గురించి మేజస్ట్రేటు వారంటు ఇవ్వలేదు, ఇతరులకు వలెనే ఈయనకు ఒకేరకం వారంటుపై సంతకం చేసెనని ప్రధాన న్యాయమూర్తి ప్రకటించెను.

ఎందుకు తను నిర్బంధంలో వుంచబడుతున్నాడో, డిటెన్యూకాగల వ్యక్తి స్పష్టంగా తెలుసుకొనవలసిన అవసరం వున్నదని ప్రధాన న్యాయమూర్తి తెలియజేసెను.

గోఖలేగారి పక్షాన, అరెస్టు అనంతరం హెబియస్ కార్పస్ (నిధులు) పెటిషన్ బొంబాయి హైకోర్టు ఫుల్ బెంచి ఎదుట దాఖలుచేయబడినది. హైకోర్టు నిర్ణయంపై ఫెడరల్ కోర్టుకు అపీలుసైతం న్యాయమూర్తులు అనుమతిని నిరాకరించిరి.

ఈకేసు తీర్పులో తల్వాడేకేసు ప్రమాణంగా పరిగణింపబడినదని న్యాయమూర్తులు ప్రకటించిరి.

రాజాజీ: పాకిస్థాన్

గోపీనాథ్ శ్రీవత్సవ వివరణ

లక్నో, ఏప్రిల్ 19:

మునిసుల స్వయంనిర్ణయాధికారంపట్ల రాజాజీ వైఖరినిసరించి గోపీనాథ్ శ్రీవత్సవగారు "హిందూస్థాన్" అనే ఇంగ్లీషు పారపత్రికలో ఇలా వ్రాస్తున్నారు:

"మిగతా భారతదేశంతో విడిపోవడానికి సంపూర్ణాధికారాలతో "బ్లాంక్ చెక్" ఇవ్వడం అవసరమని రాజాజీ కోరుతున్నాడని చాలామంది అనుకుంటారు. స్వయంనిర్ణయాధికారానికీ, మిగతా భారతీయులతో వీలిపోవడానికీకూడా రాజాజీ కొన్నిషరతులు పెడుతున్నాడనే విషయం ఎవరికి తెలియదు. పాకిస్థాన్‌కూ, హిందూస్థాన్‌కు మధ్యవుండే మండలాలలోని ప్రజలకు పైతం స్వయంనిర్ణయాధికారం వుండాలనీ, బ్రిటిష్‌ప్రభుత్వంమీద ఆధారపడిగాక, భారతదేశ సంపూర్ణ స్వాతంత్ర్యం అనే పునాదిపై ఆధారపడి స్వయం నిర్ణయయాత్రాన్ని అముల పరచవలెననీ రాజాజీ నిర్వచించాడు.

కమ్యూనిష్టులతో కలిస్తే విడుదల

కటకం, ఏప్రిల్ 22:

ఫకీరాజెహవాగారు ఎం. ఎల్. ఏ, ఒరిస్సా కమ్యూనిస్టు పార్టీలో చేరి యుద్ధప్రయత్నాలందు తోడ్పడతానని తెలిపినందున నిర్బంధంనుండి ప్రభుత్వంవారు విడుదల చేసిరి.

ఖానోగారి క్షమాపణ

కరాచి, ఏప్రిల్ 22:

మ. అమీనుఖానోగారు ఎం. ఎల్. ఎ. జెయిలునుండి విడుదలైనపుడు ఎటువంటి క్షమాపణ కోరలేదని అసెంబ్లీలో చెప్పియుండెను. దానిపై ప్రధానమంత్రి వారి క్షమాపణను సభలో చదివిరి. అందు "సేనికముందు రహస్యకుట్ర చర్యలందు పాల్గొనెను. నేను యుద్ధకృషికి శక్తి వంచనలేక సహాయంచేస్తిని" అని గలదు.

పంజాబు మంత్రివర్గం-జిన్నా

పంజాబు ప్రధాని మలిక్ ఖిజిరు హియాతుఖాను టివానాగారు జిన్నాను చూచి నేడు రెండుగంటలు మాట్లాడిరి. పంజాబు మంత్రివర్గంగూర్చి వీరుభయులకు తగవు పరిష్కారం కానున్నదనియు 28 తేదీన పంజాబు ముస్లిములీగు సభయందు ఆ వివరాలు ప్రకటింతురనియు తెలియుచున్నది.

బడ్జటులో లేకుంటే ఏం?

"దేశాభివృద్ధి కార్యములు మదరాసు బడ్జటులో సూచింపబడకపోయినను ప్రభుత్వంవారు అనిచేయరనుకోరాదు ఇదివరకు ప్రభుత్వంఏ దేనాచేయాలనివుంటే 18 నెలల ముందునుండి దాన్ని ఫైలులోనుంచి పని చేయాలి. ఇపుడట్లగాదు. సెక్రటేరియటులో "ఎర్రటేపు" ప్రతిబంధకం తగ్గిపోయింది. ఏశాఖ అయినా యేస్కీము పెట్టినా త్వరలో ముగియుట కనుక ప్రభుత్వంవారు అటువంటి కార్యాలు చేయరనుకోకద్దు" అని సర్ నార్మన్ స్ట్రాథీగారు మైలాపూరు వై. ఎం. ఎ. వార్షికోత్సవమునందు అధ్యక్షత వహించుచు నిన్న సాయంకాలం తెలిపిరి.

కరాచి, ఏప్రిల్ 22:—

సింధు రాష్ట్రీయులో హూరులు, హత్యలు గావించు దుర్నయాలు చేస్తున్న చోట్ల అదనపు పోలీసు ఉంచుట కయ్యే 50,000 ఖర్చును ఆ ప్రాంత నివాసులకు హిందువులు, ముస్లిము లందరివద్ద పుచ్చుకొనుటకు ప్రభుత్వం వారు నిశ్చయించిరి.

సింధులో లార్కానా జెయిలునుండి లిమోకోషు అను బందిపోటు దొంగ పారిపోయినందున ఎనమందుమంది జెయిలు గార్డులను ఉద్యోగంనుండి తొలగించిరి.

ఇక ఎమెరీ బదులు సర్ గ్రిగ్ సమాధానాలు

లండను, ఏప్రిల్ 21:

భారతదేశంలో ఇకమీద సెన్సార్ విధానం విషయమై కామన్సుసభలో జయబడే ప్రశ్నలకు యుద్ధమంత్రి సర్ జేమ్స్ గ్రిగ్ బహుశా సమాధానం ఇస్తానని రాయిటర్ పార్లమెంటరీ విలేఖరి వ్రాస్తున్నాడు. బ్రిటిషు విలేఖరులు పంపవలసిన వార్తలను నిలిపివేయడానికి బాధ్యులెవరో నిన్న కామన్సుసభ చర్చలో ఎమెరీ సమాధానాల ద్వారా స్పష్టపడలేదు. ఈవిషయం కేవలం ఆగ్నేయ ఆసియా సైనిక కార్యాలయానికి సంబంధించినదే గాని, ఇండియాప్రభుత్వానికిగాని సర్వసేనానికి అక్కిలెలేదుగాని దీనితో సంబంధంలేదని మరికొంతవిచారణ జరగగా తెలుస్తున్నది అంచేత ఈప్రశ్నలకు ఇకమీద బ్రిటిషు యుద్ధమంత్రి సమాధానాలు ఇస్తానని తెలుస్తున్నది.

పెట్రోలు రేషనింగు

మదరాసులో పెట్రోలు రేషనింగు చేసినకూపనులు 31-7-44 తో అంతమయ్యే మూడునెలలకు, 25 వ తేదీనుండి పేపరులో డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు ఆఫీసునందు ఒసంగబడును.

బార్ కౌన్సిలులో సర్ అల్లాడి ప్రశంస

మదరాసు, ఏప్రిలు 22:

అడ్వొకేటు జనరలుగా నిరమించుకుంటున్న సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యరుగారు నేడు బార్ కౌన్సిలు సమావేశానికి అధ్యక్షత వహించారు. బార్ కౌన్సిలుకు కృష్ణస్వామయ్యరుగారు రు 2000 విరాళంగా యిచ్చారు. 'జాకిస్ ప్రూడెన్సకుగాని, అంతర్జాతీయ న్యాయశాస్త్రానికి గాని సంబంధించిన' విషయంమీద వ్యాసం నదివిన న్యాయవాదికి పైమొత్తంమీద వచ్చేవడ్డీ రెండు సంవత్సరాల కొకమారు గౌరవభృతిగా యిచ్చేటందుకు ఏర్పాటు.

బార్ కౌన్సిలు ఉపాధ్యక్షులు శ్రీ బి. సీతారామరావుగారు అల్లాడిగారి సేవలను ప్రశంసించి, ఇకముందువారి శక్తిసామర్థ్యాలు దేశానికి ఉపయోగపడవలెనని ఆశించారు.

మదరాసు, ఏప్రిలు 23:

పారిశ్రామిక కార్మికుల ఆరోగ్యపరిస్థితులగూర్చి విచారింప నియమింపబడిన సర్వోత్తమసంఘంవారు నిన్న మదరాసులో అడ్వైజరు స్ట్రాథీగారిని, కొన్ని మిల్లులను, కార్మిక ప్రతినిధులను చూచిరి.

బి. జి. కపర్దీగారు

బి. జి. కపర్దీగారు అ. భా. హిందూ మహాసభ కార్యదర్శి నిన్న సాయంకాలం మదరాసు వచ్చినపుడు ఘనమగు స్వాగతమొసంగబడెను. వారు డా॥ పి. వరదరాజులు నాయుడుగారింట బసచేయుచున్నారు.

మదరాసు ఐ. సి. హాసు రోడునకు డా॥ బిసెంటురోడు అని పేరు మార్చుటకు ప్రభుత్వంవారంగీకరించిరి.

పి. ఎస్. శివుగారు, సి. రాజగోపాలాచారిగారితో నిన్న సాయంకాలం చాలసేపు మాట్లాడిరి. వారు గౌ॥ వి. శ్రీనివాసశాస్త్రిగారిని కూడ చూచి ప్రసంగించిరి.

రాజకీయ ఖైదీలమార్పు

ఎస్. నాగప్ప (కర్నూలు) గాతు లచ్చన్న (విశాఖ) గార్లను మరికొంతమం

గృహరంగములో మితవ్యయము

501 సబ్బులును, ప్రస్తుత మెంతో ప్రియముగానున్న మీవస్త్రములును మీ నిత్యోపయోగములో కొలది పాటి జాగ్రత్త వహించినయెడల మంతకాలము మన్నును.

ఇవిగో! బట్టల నుదకుటనుగూర్చిన సులభ సూచనలు. వీని ననుసరించుడు. మీ 501 సబ్బు ఇతోధికముగా మన్నును.



నీటితో సంసర్గము లేకుండుటకు సబ్బును సర్వదా రబ్బరుసుడ్డపైగాని, టిగపెట్టెలోగాని యుంచుడు



మురికిని వదిలించుటకై మీ బట్టలను వేడినీటిలో లాగునా నానబెట్టుడు

మీ బట్టలకు సబ్బును కొట్టగా రాయుడు ఇది మీ వస్త్రములకు, సబ్బుకు శ్రేయోదాయకము.

చిన్నచిన్న 501 సబ్బు తునకలను పాడుపుగాచేర్చి మరునుచున్న నీటిలో కరుగబెట్టుడు ఈ సబ్బు నీటిని తరుగ నుపయోగించుటకు నీపాలో యుంచుడు

అన్నిటికంటె ఇది ప్రధాన విషయము: ఇరులకు కూడ సబ్బు కావలెనని గుర్తించి, మీకు వలయు సబ్బుకంటె హెచ్చుకొనకుడు

501 SOAPS

501 సబ్బులు కడ్డీలుగాను, ముక్కలుగాను, బిళ్లలుగాను, తునకలుగాను, 501 స్పెషల్ సబ్బులు పెట్టెలలోనూ, సిల్క్ ఫ్లేక్స్ నాజూకు దుస్తులు పరిశుభ్రము చేయుటకును, కార్బాలిక్ సబ్బులు అంటువ్యాధులను పోగొట్టుటకును దొరకును.

A TATA PRODUCT

టాంకో సేల్స్ డిపార్ట్ మెంట్. మద్రాసు & సికింద్రాబాదు.

తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్, తాతాపురం, బొంబాయి.

F.S 4126

GLUCONATE-D.

గ్లుకోనేట్ - డి.

విటమిన్ డి కలిగియున్న కాల్షియం

గ్లుకోనేట్ రుచిగల చాకొలెట్ బిళ్లలుగా తయారుచేయబడినవి. కాల్షియం తక్కువగా నున్నప్పుడు వాడవచ్చును. గర్భిణి స్త్రీలకు, పసిపిల్లలకు పాలిచ్చుతల్లులకు, ఎముకపుష్టి ఏర్పడుటకు పిల్లలకు ఉపయోగింపవచ్చును.

ఐ. టి. యల్. ప్రొడక్టు.

గవర్నమెంటు ఇండస్ట్రియల్ అండ్ టెస్టింగు లేబరేటరీ,

మల్లేశ్వరం పోస్టు, - బెంగుళూరు.

మదరాసు రాజధానికి ఏజంట్లు:

బెస్టు అండ్ కంపెనీ, లిమిటెడ్.

తపాలాపెట్టె నెం. 63, మదరాసు.

ఆంధ్రదేశమున రోగులందరకు

సంపూర్ణారోగ్యంకలుగుతుందనే ధైర్యం యిదిగో!

సాహిత్యోపాధ్యాయ, కవిరాజ, శ్రీ రాజాని కాంతో విశ్వాస్, వైద్యశాస్త్రి, కవిభూషణగారు, (గవర్నమెంటు రిజిస్ట్రేషన్ నెం. 6001, కలకత్తా) బెంగాలులో సుప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు, అందరికి ఉచితంగా వైద్యసలహా యివ్వటానికి ఆంధ్రదేశంలో సంచారం చేస్తున్నారు. వారి సంచార కార్యక్రమము యీదిగువ తెలుపబడినది.

సంప్రదించు వేళలు: ఉ॥ గం. 8-30 నుంచి గం. 11 30 వరకు మ॥ గం. 4- నుంచి సా॥ గం. 6- ల వరకు.

24-4-44 25-4-44	గుడివాడ	గుడివాడ మెడికల్ హాల్.
26-4-44 27-4-44	బందరు	డా॥ హెబ్బార్ ఆనంద ఫార్మసీ
28-4-44 29-4-44	బెజవాడ	వెంకటరమణ మెడికల్ హాల్, పార్కు రోడ్డు.
1 5-44 2-5-44	గుంటూరు	లక్ష్మీ మెడికల్ స్టోర్సు పట్టం బజారు.

కవిరాజ విశ్వాస్‌గారి సలహాపైన సాధన ఔషధాలయవారి శ్రేష్ఠమైన ఆయుర్వేద ఔషధాలను వాడిన మీకు తప్పక వయమగును.

సాధన ఔషధాలయపు అధ్యక్షులు:

డాక్టరు జోగీశ్ చంద్రఘోష్, ఎం. ఏ., ఆయుర్వేద శాస్త్రి, ఎఫ్. సి. ఎస్. (లండన్), ఎం. సి. ఎస్. (అమెరికా) యిదివరలో భగల్ పూరు కళాశాలలో కెమిస్ట్రీ ప్రొఫెసరు.

సాధన ఔషధాలయ, ఢక్కా

మదరాసురాష్ట్రానికు, సంస్థానములకు సోల్ ఏజంట్లు:

శ్రీనివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీ మార్టు,

రేపల్లె, (గుంటూరు జిల్లా).

Madras Branch : 31-A, General Patters Road, Mount Road.

ఐ.సి.ఎస్ ఉద్యోగికేసు

పోలీసు సర్కిలు ఇనిస్పెక్టరు సాక్ష్యము

రాజమహేంద్రవరము, ఏప్రిల్ 20:

శ్రీ టి. ఎస్. స్వామినాథన్ ఐ.సి.ఎస్. శ్రీ కె. అచ్యుతరామయ్యగార్ల మీద తబడిన క్రిమినలు కేసులో నేడు ప్రాసిక్యూషనుపక్షమున 126 వ సాక్షిగా రాజమండ్రి సర్కిలు ఇన్‌స్పెక్టరు శ్రీ డి. సుబ్బారావుగారిని స్పెషలు మేజస్ట్రేటు రా॥ బి॥ టి. యస్. రాజమయ్యగారు విచారించిరి.

పోలీసు సర్కిలు ఇనిస్పెక్టరు సాక్ష్యం

శ్రీ బి వీరభద్రయ్యగారు పంపిన కంప్లెయింటులను 1943 జనవరి 10 వ తేదిని తాము 1943 10, 11, 12 సి. సి. నెంబరు క్రింద రిజిష్టరు చేసితి మనియు, 1943 ఫిబ్రవరి 24 వ తేది ఛార్జిషీటులను దాఖలు చేసితిమనియు సాక్షి చెప్పెను. 1941 సి. సి. నెం 65 ధనిశేశ్వరము పోలీసు స్టేషను కేసు, 1943 సి. సి. 10, 11. 12 లలో ఒక అయిటము అనియు, యీ కేసులో తాము మార్వాడీ అనిమాన్ చంద్‌నగాని, పోలీసు కనిస్టేబులు 212 నికాని విచారించలేదనియు సాక్షి చెప్పెను. 1943 సి. సి. నెం. 26 లో 1943 జనవరి 22 వ తేదిని కేసును రిజిష్టరు చేసితి మనియు, తరువాత ఛార్జిషీటును దాఖలు చేసితి మనియు సాక్షి చెప్పెను. ఈ కేసు సందర్భమున శ్రీయుతులగు జె. యల్. వుడ్డు, ఇన్‌స్పెయిలు, బి వీరభద్రయ్య, టి. యస్. స్వామినాథన్‌గార్లను, తదితరులను విచారించితి మని సాక్షి చెప్పెను. ఈ కేసులే కాకుండా 1941 సి. సి. 164, 1941 సి. సి. 168, 1942 సి. సి. 66 లకు సంబంధించిన రికార్డులను నాశనము చేసెనని రెండవముద్దాయి అచ్యుత్ రామయ్యగారిమీద కేసుపెట్టితిమని సాక్షి చెప్పెను. పెద్దాపురం సబుడివిజనలు మేజస్ట్రేటుగారు ఫయిర్ ఎక్సిగ్విటర్సు కేసులో, రికార్డులను నాశనముచేసిన కేసులో, తక్కిన కేసులలో కొందరు ప్రాసిక్యూషన్ సాక్షులను విచారించిన పిమ్మట రెండవ ముద్దాయి పిటీషను పెట్టగా యీ కేసు లన్నిటిని భద్రాచలం జాయింటు మేజస్ట్రేటుగారి ఫయిళ్లకు జిల్లా మేజస్ట్రేటుగారు మార్చిరని సాక్షి చెప్పెను.

1943 సి. సి. నెం 213 కేసును విచారించుటకు 1943 ఆగస్టు 17 వ తేదీని ప్రారంభించితిమనియు, రాజమండ్రి సబుడివిజనలు మేజస్ట్రేటుగారు యీ కేసులో కంప్లెయింటును పంపుచు రెండురసీదులను కూడా పంపికనియు, అందు వకటి అచ్చు రసీదు అనియు, యీ అచ్చురసీదు 50 రూపాయలకు రసీదు అనియు, యీ అచ్చురసీదుపై ఒకటవ ముద్దాయి సంతకమున్నదనియు, రెండవరసీదు మనియార్డరు రసీదనియు, పాతికరూపాయలకు రసీదనియు, యీ మనియార్డరు రసీదుపై రెండవ ముద్దాయి సంతకమున్నదనియు సాక్షి చెప్పెను. ఒకటవముద్దాయి సంతకముగల అచ్చు రసీదును సి. ఐ. డి. వారి ఫోటోగ్రాఫు నిమిత్తము పంపితిమనియు, మనియార్డరు రసీదు సందర్భమున రెండవ ముద్దాయిని సబుజయిలులో 1943 ఆగస్టు 17, 18, 19 తేదులలో కలుసుకొంటిమని యు సాక్షి చెప్పెను. 1943 ఆగస్టు 19 వ తేదిని రెండవముద్దాయి వక స్టేటుమెంటును యిచ్చెననియు, యీ స్టేటుమెంటును తమకేసు డయరీలో వ్రాసికొంటి మనియు సాక్షి చెప్పెను. 1943 ఆగస్టు 28 వ తేదిని సబుజయిలులో రెండవముద్దాయిని కలుసుకొంటి మనియు, తేదీల తారతమ్యమును గురించి రెండవ ముద్దాయిని ప్రశ్నించితి మనియు సాక్షి చెప్పెను.

తరువాత క్రిమినలు ప్రాసీజరకోడ్డు 164 వ సెక్షను క్రింద రెండవ ముద్దాయి వద్దనుండి స్టేటుమెంటును తీసికొనవలసినదిగా రాజమండ్రి సబుడివిజనలు మేజస్ట్రేటుగార్కి పిటీషను పంపితిమనియు, అట్టి స్టేటుమెంటును రికార్డు చేయుటకు జిల్లా మేజస్ట్రేటుగార్కి అనుజ్ఞ కావలెనని సబుడివిజనలు మేజస్ట్రేటుగారు తెలిపిరనియు, యీ విషయమై జిల్లాపోలీసు సూపరింటెండెంటుగార్కి వ్రాసితిమనియు, జిల్లా మేజస్ట్రేటుగారి ఆజ్ఞరు అనుసరించి మోహోబుల్లాగారు రెండవముద్దాయి వద్దనుండి 164 వ సెక్షనుక్రింద స్టేటుమెంటును తీసికొనిరనియు సాక్షి చెప్పెను.

ఈ కేసును విచారించుటకు జిల్లా పోలీసు సూపరింటెండెంటుగారు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసిరనియు, ప్రత్యేక సిబ్బందికి తమ వద్దనున్న రికార్డుల నన్నిటిని 1943 సెప్టెంబరు 12 వ తేదిని వప్పగించితిమనియు సాక్షి చెప్పెను.

రెండవ ముద్దాయి అల్లరు 1943 జనవరి 12 వ తేదిని సోదా చేసితి మనియు, రెండవ ముద్దాయి ఉండుపుడక్కత్తె చిరంజీవిమ్మయి అయింటిలో వుండెనని యు సాక్షి చెప్పెను. 1942 డిసెంబరునుండి 1943 మార్చి 6 వ తేదివరకు రెండవ ముద్దాయి పదారి అయ్యెననియు సాక్షి చెప్పెను. 1943 మార్చి 6 వ తేదిని రెండవ ముద్దాయిని ఏలూరులో అరెస్టుచేసిరి.

పబ్లికు ప్రాసిక్యూటరుగారికి తా మొక మెమోను పంపితి మనియు, 1943 ఆగస్టు 30 వ తేదిని భద్రాచలం జాయింటు మేజస్ట్రేటుగారి కోర్టులో పబ్లికు ప్రాసిక్యూటరుగా రొక పిటీషనును దాఖలు చేసి రనియు ఆ పిటీషనులో రెండవ ముద్దాయిమీద నన్న కేసు లన్నిటిలో స్టే ఆర్డరు యిప్పించ మని కోరి రనియు సాక్షి చెప్పెను.

క్రాసు పరీక్ష

ఒకటవ ముద్దాయి వకీలు రావుబహద్దరు రామారావుగారు క్రాసుపరీక్ష చేయగా జిల్లా పోలీసు సూపరింటెండెంటు యఫ్. యల్. వుడ్డుగారి ఆర్డరుల ననుసరించి ప్రత్యేక సిబ్బందికి యీకేసు విచారణ అప్పగించితి మని సాక్షి చెప్పెను. 164 వ సెక్షనుక్రింద రెండవముద్దాయి వద్దనుండి స్టేటుమెంటు రికార్డు చేసినప్పుడు జిల్లా పోలీసు సూపరింటెండెంటుగారూ రాజమండ్రి మకాములో లేరని సాక్షి చెప్పెను. ఘయిరు ఎక్సిట్విగిసర్సు కేసులో శ్రీ స్వామినాథన్‌గారిని ప్రాసిక్యూషన్ సాక్షిగా వేసితిమని సాక్షి చెప్పెను. 1943 జూన్ 21 వ తేదిని యీ కేసులో రెండవ ముద్దయిపై చార్జిని ప్రేముచేసిరని సాక్షి చెప్పెను. ఈ చార్జిపై రెండవ ముద్దాయి ఇచ్చిన స్టేటుమెంటును చూచితిమని సాక్షి చెప్పెను. పెద్దాపురం కోర్టువారు ప్రశ్నింపగా ప్యాకీకంపెనీ రాజమండ్రి ఏజంటుగారికి బిల్లు క్యాషు ఆయిన రోజునసే సొమ్ము యిచ్చివేసితి నని రెండవ ముద్దాయి చెప్పెను.

75 రూపాయల కేసులో పెద్దాపురం కోర్టులో సాక్షిని 16 వ ప్రాసిక్యూషన్ సాక్షిగా విచారించిరి. పెద్దాపురం కోర్టులో వా గ్మూలమిచ్చుచు రెండవ ముద్దాయి నడతను గురించి తాము విచారించితిమనియు, రెండవ ముద్దాయికి వక ఉండుపుడుకత్తె వుండెననియు, రాజమండ్రి రిఫ్రెషుమెంటు రూములో బాగా డబ్బు ఖర్చుపెట్టు చుండెడివాడనియు సాక్షి చెప్పెను. 1942 నవంబరు 21 వ తేదిని రెండవ ముద్దాయి అప్పులు తీర్చుకొనుటకుగాను భూమిని రెండు వేల రూపాయలకు అమ్మెననియు, ఆ క్రయ దస్తావేజును పెద్దాపురం కోర్టులో దాఖలుచేసితిమనియు సాక్షి చెప్పెను. 75 రూపాయలు, 800 రూపాయలు, 500 రూపాయల కేసులలో 1943 జూలయి 21 వ తేదిని పెద్దాపురం సబుడివిజనలు మేజస్ట్రేటుగారు రెండవ ముద్దాయిపై చార్జిను ప్రేముచేసిరని సాక్షి చెప్పెను.

రామచంద్రపురం బంగారము కేసులో శ్రీ టి యస్. స్వామినాథన్‌గారిని ఐదవ ప్రాసిక్యూషన్ సాక్షిగా వేసుకొంటి మనియు సాక్షి చెప్పెను.

రెండవ ముద్దాయి క్రాసుపరీక్ష చేయగా సోదా చేసినప్పుడు రెండవ ముద్దాయి యింటిలో రెండవ ముద్దాయి ఆస్తి ఏమియు దొరకలేదని సాక్షి చెప్పెను. రాజమండ్రి రిఫ్రెషుమెంటు రూములో రెండవ ముద్దాయి క్రాసుచున్నప్పుడు తా మెప్పుడు చూడలేదని సాక్షి చెప్పెను.

ఒకటవ ముద్దాయి వకీలు యింకను క్రాసుపరీక్ష చేయగా పెద్దాపురంకోర్టులో 1943 జూన్ 10 వ తేదిని 43 సి. సి. 65 లో కె బ్రహ్మగారిని రెండవసాక్షిగా విచారించిరని సాక్షి చెప్పెను. ఈ బ్రహ్మాధనిశేశ్వరం మార్వాడీ 800 రూ కేసులో వకముద్దాయియనియు, బ్రహ్మా యిచ్చిన వాగ్మూలము ఫయిలులోనున్నదనియు సాక్షి చెప్పెను.

రీ ఎక్జామినేషనులో యింకను ప్రాసిక్యూషను సాక్షుల విచారణ జరుపుచుండగనే పెద్దాపురం సబుడివిజనలు మేజస్ట్రేటుగారు రెండవముద్దాయిని చార్జిచేసిరని సాక్షిచెప్పెను. ఒకటవముద్దాయి స్వామినాథన్‌గారిని యీ కేసులలో ప్రాసిక్యూషను సాక్షిగా వేసుకొనినను విచారించలేదని సాక్షి చెప్పెను.

ఈ సాక్షి క్రాసుపరీక్ష పూర్తి అయిన పిమ్మట నేటికి విచారణ ముగిసెను.

(స్వ. వి.)

ఆంధ్ర సైంటిఫికుకంపెనీ వర్కర్ల యూనియన్

బందరు, ఏప్రిల్ 17:

స్థానిక ఆంధ్ర సైంటిఫికు కంపెనీలో ప్రస్తుతము పనిచేయుచున్న వర్కర్లందరు కలసి యూనియన్ ఏర్పరిచి అద్దానికి ట్రేడుయూనియన్ అక్టుక్రింద రిజిస్టరు చేయించిరి. ఈ యూనియన్ యొక్క ప్రారంభోత్సవము నిన్నటిరోజున రిక్రైయేషను హాలులో జయప్రదముగా జరిగెను. సభ జరుగుటకు పూర్వము వర్కర్లందరు గొప్ప ఊరేగింపు జప్పిరి. వర్కర్ల కోరికప్రకారము రిజిస్టరు కాబడిన నూతన యూనియన్‌ను కంపెనీవారు రికగ్నయిజు చేసి రనియు, ఈ యూనియన్ మెంబర్లయిన వర్కర్లకే కరువుబత్తెము లిచ్చుటకును కంపెనీవారు నిశ్చయించి రనియు తెలియుచున్నది.

సైంటిఫికు కంపెనీ ఆవరణలోనే రికగ్నయిజు చేయబడిన యూనియన్ ఆఫీసు నెలకొల్పబడినది.

బందరులో కట్టెలకరవు

కలెక్టరుగారి కాన్ఫరెన్సు

బందరు, ఏప్రిల్ 18:

బందరుపట్టణములోని కట్టెలకరవు కొంత వర్కు త్తినప్పటికి ప్రజాబాహుళ్యమున కందరకు క్రమముగా కట్టెల సప్లయి జరుగకుండుటనుగురించి, సరుకు కర్రతోటలవారు లోకోధర హెచ్చించవలెనని చేయు ఆందోళనలను విచారించుటకు కృష్ణాకలెక్టరుగారైన రావుసాహెబు యం. ఆర్. బంగారాగారు నిన్నమధ్యాహ్నము కలెక్టరు ఆఫీసులో సరుకుతోటల వారితోను, కన్సూమర్సుతోను కూడిన కాన్ఫరెన్సు నేర్పాటు చేసిరి. తోటలవారు, కన్సూమర్సు చెప్పినవిషయములను విని కర్రలతోటి కర్రధరలు పెంచినందువల్ల కర్రసప్లయి వృద్ధియగునని గ్యారంటీ ఏమికలదని ప్రశ్నించిరి. దీనికి సభలో సమాధానములేదు. తుదకు కలెక్టరుగారు సూచించినటుల 1 టన్ను పచ్చి సరుకు కర్ర డిపోవద్ద తోటలవారికి రూ. 18-12-0 న్నను, డిపోలవారు 28 పౌనులగల మణుకు 0-4-0 చొ॥న అమ్మవలెననియు సభవారు ఏకగ్రీవముగా తీర్మానించిరి. ప్రస్తుతము యున్న డిపోలు చాలనందున మరి 12 డిపోలను పెట్టించుటకును తీర్మానించబడెను.

నిన్నసాయంకాలము స్థానికమ్యూనిసిపల్ కౌన్సిలువారు కౌన్సిలు హాలునందు శ్రీ కె. వి. రమణయ్యనాయుడుగారి అధ్యక్షతను సమావేశమై సరుకుకర్రకు డిపోల వద్ద లోకోధర రూ 21-4-0 చొ॥ నకు చిల్లరగా మణుకు 0 4-6 చొప్పున వర్తకులు అమ్ముకొనుటకును ప్రస్తుతము పట్టణములో కర్రలడిపోలు చాలవు గాన మొత్తము 80 డిపోలు పెట్టవలెననియు తీర్మానించిరి. సరుకు తోటలవారుకూడ పట్టణములో కట్టెల డిపోల నెలకొల్పుటకు పర్మిషన్ నివ్వవలెనని అధికారులను కోరిరి.

బియ్యం రేషనింగు

రాష్ట్ర బియ్యము రేషనింగు సందర్భమున ఈ జిల్లాలో నిర్ణయించిన కోటాలు చాలవు గానమా పట్టికు హెచ్చు కాకపోవుటకు కారణమునుగాన పెద్దవారికి రోజుకు ఒకసేరు బియ్యమును, పిన్నలకు అర్ధశేరు బియ్యము రేషను చేయించవలెనని ప్రభుత్వమును కోరిరి.

బొగ్గులకరవు

6-3-44 తేదీన బొగ్గధర నిర్ణయించుటచే అప్పటికి అమ్మకమునకున్న బొగ్గు బస్తాలు డిపోలనుండి మాయమైపోయినవి. అందుచే ప్రజలకు బొగ్గు లేనందువల్ల చాలా యిబ్బందులు కలుగుచున్నవి నిర్ణయించిన ధరప్రకారం 75 పౌనులు లేక 3 మణులు గల బొగ్గుబస్తా రూ 2-4-0 కు అమ్మక బ్లాకు మార్కెటులో రూ 4 నుండి రూ 4-8-0 వరకు అమ్మబడుచున్నది.

ఏలూరులో రేషనింగు

ఏర్పాట్లు పూర్తి కావచ్చినవి

ఏలూరు, ఏప్రిల్ 20:

ఏలూరులో బియ్యపురేషనింగు ప్రవేశపెట్టుటకు చేయబడుచున్న ఏర్పాట్లు పూర్తి కావచ్చినవి పట్టణమందు ప్రాథమిక విచారణ పూర్తియైనే, ప్రస్తుతం రేషను కార్డులు తయారు చేయబడుచున్నవి. విచారణ సరళముగా ఏలూరునందు 170 0 కుటుంబములు గలవనియూ, వీనికి దినమునకు 850 బస్తాల బియ్యము సప్లయి చేయవలెనందు ననియు తేలినది. ఈ నెలాఖరునకు, కాస్తను తగ్గుచేయుట కూడ పూర్తి యగునని తెలుపబడుచున్నది.

(స్వ. వి.)

మంచి బియ్యానికి వాచిపోతున్నారు

చిత్తూరు ప్రజల తంటాలు

చిత్తూరు, ఏప్రిల్ 17:

మార్చి 5 వ తేదినుంచి చిత్తూరులో బియ్యపురేషనింగు అమలులోకి వచ్చినది. ఆ తేదీ మొదలు కొన్నాళ్ళవరకు వారివారి కనుకూలముగా బియ్యము కొంతవరకు దొరకుచుండినది. పిమ్మట 15 రోజుల కంతా ఉప్పుడుబియ్యము అయిపోయినందున దాని నుపయోగించువార్లు చాల కష్టపడిరి. అటువెనక కొన్ని దినములు మరల ఉప్పుడు బియ్యము సప్లై కాబడినది. మరల నిప్పుడా బియ్యము దొరకుట లేదు ఎల్లరకున్నూ కర్రతో కలసిన పచ్చిబియ్యమునూ క్రొంగ దొరకుచున్నవి. ఈ బియ్యమున కలవాటుచేసినార్లు తినలేక చాల కష్టపడుచున్నారు. నగరమందంతట ప్రజలు అతిసారము, కడుపునొప్పి, కడుపులు, పిటిచే కష్టపడుచున్నారని వార్తలు వ్యాపించినవి.

చిత్తూరు హోల్‌సేల్ స్టోర్సువారు జిల్లాలో నిలవయుండు ప్రదేశములలో భద్రపరచుచున్నారేగాని, ప్రజలకు సప్లయి చేయబడుటలేదు అన్నారు.

(స్వ. వి)



ఇప్పటి ఆధునిక పుగడియారాల్లో నిమిషాల ముల్లు లేకపోతే అది అబ్బురంగా కనపడతాయి. పూర్వకాలంలో కంటె యీరోజుల్లో మన జీవితమున కాలం యెంతో ప్రధానమైన విషయం. నిజంగా గంటలు గణనీయమైనవి. నిమిషాలు నిష్ఫలమైనవి కావు. సెకండ్లు చెప్పలేనంత అమూల్యమైనవి. అందువల్ల నే దగ్గరమంచి గడియారాన్ని వుంచుకోవాలి. "వెస్టుఎండ్" వంటి గంటలు సరిగా చూపు నమ్మకమైన గడియారము. కోరినవారికి కేటలాగు ఉచితము.

రవాణాలు సక్రమంగా లేనందున ప్రకటించిన రకాన్ని దొరకక్కపోవచ్చు. స్టాకులో సరుకు వున్నంతవరకు, ఆర్డర్లు సక్రమంగా నిర్వహింపబడును

వెస్టు ఎండ్ వాచ్ కంపెనీ, బొంబాయి అండ్ కలకత్తా.

WEST END WATCH Co

Bombay • Calcutta

ఎనామిల్ పాత్రములు



మా క్రొత్తమోస్తరు ఎనామెల్ సామాగ్రి ప్రఖ్యాతిగాంచినవి. కరగించుట, పోతపోయుట, ఎనామెల్ వేయుట మున్నగు పనులన్నియు మా వర్కుషాపులలోనే ప్రత్యేక విధానమున నిర్వర్తింపబడుచున్నది. అందుచే ఇవి ఎక్కువ అందముగా నుండి ఎక్కువకాలము పనిచేయును. సర్వసాధారణముగా వాడుకలోనుండు చట్లు, నీరుకాచే గిన్నెలు, చేపులు కడుగుకొనే గిన్నెలు పొడుగాటి గిన్నెలు, మంచినీటి కుండలు, పళ్లెములు, మూత్రవిసర్జన పాత్రలు, గరాటులు, భోజనమునకు వినియోగపడు సామాగ్రి మున్నగు వివిధ రకములు మావద్ద దొరకును.



KAMANI ENAMEL INDUSTRIES LTD. Kalyan. G.I.P.

క మా ని ఎనామెల్ పాత్రములు

Agents W. LESLIE & CO (Bombay) LTD Elphinstone Circle Fort, Bombay

పేజీలు 1168 **పక్షగుణప్రకాశిక** వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, పీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికల పేర్లను తెలుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగణములు, గొప్పఔషధయోగములు, నవీనవైద్యకమతిము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషను పేరు తెలుపు వెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతి పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాయండి.

బియ్యం, పిండి మిల్లు యజమానులకు! యెమెరి వాడుకదారులందరికి

"అలిరాక్సు" సింథెటిక్ యెమెరీ

"అలిరాక్సు" సరిదైన యెమెరీ

తయారుచేయువారు:—E. K. Dickins, Shevaroy Bauxite Mines, Yercaud P.O.

ఇది మొదటి తరగతి యిండియన్ ప్రొడక్టు. విదేశములనుండి దిగుమతి చేయబడుచున్న ఉత్తమతరగతి యెమెరీకంటె శ్రేష్ఠమయినదిగా కాకున్నను, దానితో సమానమయినదిగ పరిగణింపబడినది ఇతర తయారీదారులు యెమెరీలన్నను మిళితి సేయునది.

"అలిరాక్సు" ఇండియాగవర్నమెంటు సప్లయి డిపార్టుమెంటువారిచే ఆమోదింపబడినది సదరు డిపార్టుమెంటువారు, ఇండియన్ రైల్వేలకు సైనూదళాలవారికి సప్లయి చేయబడుచున్నది ఇతర వివరములకు:

M/s. GORDON, WOODROFFE & CO., (MADRAS) Ltd.

P. B. No. 42, : : MADRAS.

"అమ్మా, నేను చనిపోతానని మీరంతా అనుకున్నారా?"

లేదు, బిడ్డా — జమ్మిగారి 'లివర్‌క్యూర్' సంగతి తెలియని వారు మాత్రము అట్లా భావించారు.

జమ్మిగారి లివర్‌క్యూర్

శిశువుల లివర్, స్ప్లీన్ వ్యాధులకు అశ్చర్య మగునివారిది.

అన్నిచోట్ల అమ్మబడును.

జమ్మి వెంకటరమణయ్య అండు సన్స్

సైదాపూరు, మద్రాసు. సోల్ ఆఫీసు:-కుంభకోణం. (యస్. ఐ. రైల్వే.)

బ్రాంచీలు:- బొంబాయి, కలకత్తా, లక్నో, తిరుచినాపల్లి, చెంగుపూరు, విజయనగరం.

ధాన్యం యంత్రములు

ధాన్యం ముడి బియ్యంచేతితో చేయు యంత్రములు తయారగుచున్నవి. దినమునకు 8 గంటలలో 16 బస్తాలు ధాన్యం విసరవచ్చును విటమిన్ సిద్ధాంతమునకు మూలకందము ఖరీదు రూ 225/- రూ 100/- అడ్వాన్సుతో ఆర్డరు యిచ్చిన తయారుచేయబడును.

శ్రీ కృష్ణాశ్రమము
(హరిజన పారిశ్రామిక పాఠశాల)
గుంటూరు

ముఖ్య గమనింపు

స్త్రీసుధ:- స్త్రీల నమస్తవ్యాధులకు 60 మా॥ రు 1
భృంగామలకతైలం:- నమస్తశిరోవ్యాధులకు 4 ఔ॥ రు 1
మాదీఫలరసాయనం:- నమస్త పైత్యవ్యాధులకు 4 ఔ॥ రు 1
ఆనందసుధ:- బలహీనతకు, అందువలన కలిగిన నమస్తవ్యాధులకు 8 ఔ॥ రు 2/8
సుఖాకస్తూరివటి:- అజీర్ణము, జ్వరము మొ॥ వ్యాధులకు 50మా॥ అ 8
ఆరోగ్యసుధ:- నమస్త మేహ వ్యాధులకు 60 మా॥ రు 4

పైమందులు అందరికిని విరివిగా సప్లయిచేయబడును. మా వద్ద యింకను 250 రకముల మందులు కలవు.

డా॥ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి&సన్సు
రాజమండ్రి (M. S M Ry)



స్వస్తి ఆయిల్ మిల్స్, లిమిటెడ్
వాడాల, బొంబాయి 15
అల్సుడిపో॥ 21, బేకర్ స్ట్రీట్, మదరాసు.



GRIPE-COL
గ్రైపుకోల్

బిడ్డలకు వచ్చు కడుపునొప్పి, మలబద్ధకము, అజీర్తి, కడుపుబ్బరము, వాంతులు మొదలైన వ్యాధులను నివారణచేయును. ఆరోగ్యమైన బిడ్డలకు యిచ్చిన, పైవ్యాధులను రానివ్వక కాపాడును.

THE EASTERN DRUG CO.,
Masulipatam.

చేనేతపారిశ్రామికులకు నూలు సప్లయి

గుంటూరు జిల్లా కు సహకారసంఘం

నుగ్గానికి నెలకు 15 రూపాయలు అదనపు ఆదాయం ఏర్పడును

గుంటూరు, ఏప్రిల్ 18:

గుంటూరుజిల్లాలో 25 వేల చేతిమగ్గములున్నవి. ఇందు సుమారు 5 వేల మగ్గములు ఖద్దరు ఉత్పత్తిచేస్తూవున్నట్లు అంచనా వేయబడినది. మిగిలిన 20 వేల చేతిమగ్గములకు, రోజూకు సగటున ఒక పౌను నూలుచొప్పున నెలకు 400 పౌనులు కలిగిన 1600 బేళ్లనూలు కావలయును. ఇప్పటిధరలను అనుసరించి బేళ సగటున రు 1200 లు కిమ్మత్తు వుంది. నూలువ్యాపారములో టోకు, చిల్లరవర్తకులకు నూటికి రు 15 ల లాభము ప్రత్యేకింపబడినది. ఆవిధంగా వర్తకులకు ఒక బేలుకు సగటున రు 180 ల లాభము గిట్టుకున్నది. ఒక నెలకుగాను, యీ జిల్లాలో చేనేత పారిశ్రామికులు పై అంచనా ప్రకారము రు 2,10,000 ల లాభకరు వర్తకులపుట్టచెప్పుచున్నారు.

కాని యిప్పుడు నూలువ్యాపారము పూర్తిగ దొంగమార్కెట్టులోనే సాగుతూంది. దొంగమార్కెట్టులో నిర్ణీతపు ధరల కంటె అధికమొత్తాల లాభమునే చేనేత పారిశ్రామికులు యిచ్చుకోవలసివస్తున్నది. అసలు నూలు ధరల నిర్ణయములోనే మిల్లులకు నూటికి 50 రూపాయల లాభము ప్రత్యేకింపబడినది. వర్తకులకు నెలకు పుట్టుతున్న సుమారు 8 లక్షల రూపాయల లాభమును అరికట్టకలిగితే, మగ్గము ఒకటింటికి నెలకు అదనంగా 15 రూపాయల ఆదాయం చేకూరుతుంది. ఇందువలన చేనేతపారిశ్రామికుల ఆర్థికస్థితి అభివృద్ధి జెందగలదు. ఇదుసగాను యీ జిల్లాలోని చేనేతపారిశ్రామికులు గుంటూరు జిల్లా నూలు సరఫరా సహకారసంఘమును స్థాపించుటకు ప్రయత్నము చేయుచున్నారు. ఇంతవరకును యీ జిల్లాలో 26 చేనేత సహకారసంఘములు సభ్యులచే వస్త్రములు తయారుచేయించి, అమ్ముటయందే నిమగ్నమైయున్నవి. కాని పారిశ్రామికులకు నిర్ణీతపుధరలకు నూలును, యితర ముడిసరుకులను సరఫరాచేయుట జరిగిన ఎంతో లాభము కలుగును.

ఈనెల 27 వ తేదీకి, మద్రాసు చేనేత సహకారసంఘముల ప్రత్యేక డిప్యూటీ రిజిస్ట్రారుగారు గుంటూరు రానున్నారు. ఆ సందర్భములో గుంటూరుజిల్లా చేనేత సహకారసంఘముల ప్రతినిధులను, చేనేత పారిశ్రామిక ప్రముఖులను యిచ్చట సమావేశపరిచి, గుంటూరుజిల్లా సహకార సంఘముల డిప్యూటీ రిజిస్ట్రారుగారిద్వారా మద్రాసు సహకారసంఘాల రిజిస్ట్రారుగారికి, గుంటూరుజిల్లా నూలు సరఫరా సహకార సంఘస్థాపనకు దరఖాస్తు దాఖలు చేయించుటకుగాను స్థానిక చేనేతపారిశ్రామికసంఘముల వారు తమప్రయత్నములు చేయుచున్నారు. ఇట్టి సంఘస్థాపనోద్దేశమును మొన్న తెనాలిలో రాష్ట్రీయ టెక్స్టయిల్ కమీషనరుగారికి నివేదించినప్పుడు, వారు చాల సంతోషించి, ఆ సంఘమునకు అవసరమైన లైసెన్సును యిచ్చి, నూలు కోటాలను యిప్పించుటకు సాయపడెదమని చెప్పియున్నారు. ప్రస్తుతానికి యీ సంఘమునకు రు 25000 ల వాటాధనమును సేకరించుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. చేనేత సహకారసంఘములు రు 10 వేల వాటాధనమును, యితర పారిశ్రామికులు రు 15 వేల వాటాధనమును యిచ్చుటకు సిద్ధముగా వున్నారని తెలియుచున్నది. రాష్ట్రములో యిట్టి సంఘస్థాపనకు పూనుకొనుటకు యీ జిల్లాయే ప్రథమము. సహకారసంఘాల రిజిస్ట్రారుగారు, యీ సంఘమును రిజిష్టరు చేసి, పారిశ్రామికుల అభివృద్ధికి పూనుకొంటారని పారిశ్రామికులు ఆశపడుతున్నారు. స్వ. వి.

జమ్ములమడుగు తాలూకా ఉపాధ్యాయుల మహాసభ

జమ్ములమడుగు, ఏప్రిల్ 16:

జమ్ములమడుగుతాలూకా ప్రాథమికోపాధ్యాయుల ద్వితీయసమావేశము ఏప్రిల్ 13,14 తేదీలలో జమ్ములమడుగులో జరిగెను. కడపమండల విద్యాశాఖాధికారులైన ఖాన్ సాహెబ్ యస్. యం. ఇస్మాయేల్ సాహెబ్ బహదూరుగారు అధ్యక్షత వహించిరి. విద్యాసమయక వస్తుప్రదర్శనము నేర్పాటుచేయబడి కడపల్లాబోర్డు అధ్యక్షులగు రావుసాహెబ్ పి. రాఘవరెడ్డిగారిచే బహిరంగపరచబడెను. తాలూకాలోని పాఠశాలవిద్యార్థులకు పోటీపందెములు జరుపబడి గెలుపొందిన విద్యార్థులకు పెండిగిన్నెలును, యోగ్యతాపత్రములు బహూకరింపబడి మిస్ యస్. నోబులమ్మగారిచే పంచబడెను.

వీరేశలింగంగారి వర్ధంతి

ఆంధ్రదేశంలో అంతా మే 27 వ తేదీ జరపండి

వివిధసంఘాల విజ్ఞప్తి

బెజవాడ, ఏప్రిల్ 18:

తెలిసిచర్ల వెంకటరత్నం కార్యదర్శి నన్నయసాహిత్య పరిషత్తు, చరువాడ పిచ్చయ్య కార్యదర్శి ఆంధ్ర శిష్యరయ రచయితల సంఘం, తమ్మారెడ్డి సత్యనారాయణ కార్యదర్శి ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్, పరకాల పట్టాభిరామారావు కార్యదర్శి పశ్చిమగోదావరిజిల్లా యువజన సంఘం, పరకాల అహల్యాదేవి కార్యదర్శిని పశ్చిమగోదావరిజిల్లా మహిళాసంఘం, తాతినేని ప్రకాశరావు కార్యదర్శి కృష్ణాజిల్లా యువజనసంఘం, పెల్లంకి అన్నపూర్ణమ్మ కార్యదర్శిని కృష్ణాజిల్లా మహిళాసంఘం, ఎం. వి. సుబ్బారావు కార్యదర్శి, గుంటూరుజిల్లా యువజన సంఘం, గుంటూరుజిల్లా మహిళాసంఘం కార్యదర్శి టి సావిత్రిగార్లు ఈ క్రింది విజ్ఞప్తి గావించుచున్నారు.

కందుకూరి వీరేశలింగం పంతులుగారు 1919 మే 27 వ తేదీన పరమపదించారు. ఈ మే 27 నాటికి 25 సంవత్సరాలు గడచిపోయాయి.

వీరేశలింగం పంతులుగారు ఆంధ్రుల జీవితంలోని మూఢనమ్మకాలను అజ్ఞానంతో నిండిన ఆచారాల్ని పటాపంచలు గావించటానికి ఆంధ్రభాషకు పదును పెట్టారు. మెరుగుబెట్టారు. ఆంధ్రసాహిత్యానికి అనేక కొత్తరూపాలతో అలంకారాలను మార్చారు. సంస్కారవిద్య విజ్ఞానాభివృద్ధులకు మార్గదర్శకులయ్యారు.

ఆంధ్రమహిళాలోకానికి చేసిన సేవ మరువరానిది పునర్వివాహాలు జరిపించారు. స్త్రీ విద్యావ్యాప్తికి ప్రోత్సాహమిచ్చారు. అనాథస్త్రీల క్షేమం కల్పించారు ఆంధ్రమహిళల జీవనవ్యవస్థలోనే నూతన వికాసాన్ని కల్పించారు.

ఆయన యుగపురుషుడు. ఆయన అన్ని రంగాలలోను సర్వతోముఖాభివృద్ధికి పాటుబడ్డారు పంతులుగారాదర్శజీవులు. వారి 'వర్ధంతి' మే 27 వ తేదీన జరుగుతుంది. ఆనాడాయన జీవితాన్ని స్మరించాలి. ఆయన నిర్మించిన నూత్నసాంప్రదాయాల్ని, ఆయన కల్పించిన సంస్కారాన్ని, ఆయన తెచ్చిన విజ్ఞానదీపాన్నిని, ఆయన సాహిత్యానికిచ్చిన అభ్యుదయ రూపాన్ని యింకా వున్నతస్థాయికి తీసుకుపోవలసిన బాధ్యత మనమీద వుంది

ఆంధ్రదేశమంతటా "వీరేశలింగవర్ధంతి" జరుపటానికి పూనుకున్నాం. పంతులుగారికి ఆంధ్రదేశం యెంతో ఋణపడి వుంది. ఆయన నిర్మించిన సాంప్రదాయాల్ని మందుకు తీసుకుపోవడానికి అనాడు ఊరేగింపులు చేయాలి. సభలు జరపాలి. ఆయన నిర్మించిన సంస్కారోద్యమాన్ని, మహిళావుద్యమాన్ని, సారస్వతోద్యమాన్ని జాతీయస్వాతంత్ర్యోద్యమాని కండగా వుండే ఒక మహావుద్యమంగా చేస్తామని ప్రతిజ్ఞ తీసుకోవాలి. ఇదొక్కటే మన ఋణముక్తికి మార్గం.

మే 27 వ తేదీ 'వర్ధంతి' కార్యక్రమం జయప్రదం గావించటానికి అందరూ అన్ని విధాలా తోడ్పడాలని కోరుతున్నాము.

వీరేశలింగం ఉన్నత పాఠశాల స్థాపకుని జన్మదినోత్సవము

రాజమహేంద్రవరము, ఏప్రిల్ 17:

శ్రీ॥ శ్రీ॥ రావుబహద్దరు కందుకూరి వీరేశలింగంపంతులుగారు సుమారు 35 సంవత్సరములక్రిందట వీరేశలింగం ఉన్నత పాఠశాలను స్థాపించిరి. శ్రీ వీరేశలింగం పంతులుగారి జన్మదినోత్సవమును నిన్న పాఠశాలవిద్యార్థులు, ఉపాధ్యాయులు జయప్రదముగాజరిపిరి. ఉత్సవముతో వీరేశలింగ శిలావిగ్రహముపద్దసభోయి విగ్రహమునకు దండవేసిరి. బహిరంగసభకు డాక్టరు పాలకోడేటి గురుమూర్తిగారు అధ్యక్షత వహించిరి. పాఠశాల నివేదికను ప్రధానోపాధ్యాయులగు శ్రీ ధార్వాడ రామమోహనరావుగారు చదివిరి. శ్రీ మద్దూరి శివరామకృష్ణయ్యగారు శ్రీ॥ శ్రీ॥ వీరేశలింగంపంతులుగారి సేవను కొనియాడిరి. స్వ. వి.

సంద్యాల పురపాలక సంఘము

సంద్యాల, ఏప్రెలు 15:

సంద్యాల పురపాలకసంఘ సమావేశము వైస్ ఛైర్మనుఅగు శ్రీ రాజా పెద్దకుబ్రాయుడుగారి అధ్యక్షతను మంగళవారం సాయంత్రమున జరుపబడి, యీ మునిసిపాలిటీకి టెంపరరీగా ఒక సూపర్ వైజరును నియమించుటయందు ప్రభుత్వము వారి నుత్తర్వును చర్చించి, ప్రస్తుతమున్న ఓవర్ సీయరును తొలగించి ఒక సూపర్ వైజరును నియమించుచో తమ కాక్షేపణ లేదని ప్రభుత్వమువారికి చెబ్పుచూ, తీర్మానించిరి. (స్వ. వి.)

ఏలూరు లోడింగ్ ఇన్స్పెక్టరు కేసు

మరొక కోర్టు కేసు ట్రాన్సఫరు చేయవలెను పెటిషను

ఏలూరు, ఏప్రిల్ 20: — మిల్లు యజమానులకద్ద లంచము తీసికొనెనని అరెస్టుచేయబడిన, ఏలూరు లోడింగ్ యిన్స్పెక్టరు గజాల్లి రామరసింహారావుగారి పై, ఏలూరు పోలీసువారు ప, గో. జిల్లా అడిషనలు మేజిస్ట్రీటుగారి వద్ద ఛార్జీషీటు దాఖలుచేసిరి. ఛార్జీషీటునందు నిందితుడు ప్రజల కత్యవసర ఆహారపదార్థమైన బియ్యపు సరఫరాను బుద్ధిపూర్వకముగా ఆలస్యమునటట్లు చేసెననియు, ఏలూరులోని సీతామనోహర రైసుమిల్లు వారికద్దరు 100 లంచము తీసికొనెననియు, కి ఫెన్సు రూల్సు 34 (6) (హెచ్) క్రిందను, సె 161 ఐ. పి. సి. క్రిందనూ నేరము చేసెనని తెలుపబడెను.

నేటి మధ్యాహ్నము కేసు విచారణకు రాగా నిందితుని వకీలు శ్రీ పోతుకూచి నరసింహంగారు, ఈకేసు విచారణ ఈ కోర్టునుండి మరొక కోర్టునకు ట్రాన్సఫరు నిమిత్తం హైకోర్టుకు అర్జీ పెట్టనున్నారు గనుక విచారణ వాయిదా వేయవలయునని కోరిరి. అందుమీదట మేజిస్ట్రీటుగారి కేసును మే 11 వ తేదీకి వాయిదా వేసిరి. (స్వ. వి.)

పశ్చిమగోదావరిజిల్లాలో యిళ్లు సోదాలు

కేలంగి, ఏప్రిల్ 15:

ఈ జిల్లాలో క్రింద పుదహరించిన గ్రామాలలో యిళ్లు సోదాలు స్పెషల్ బ్రాంచివారు చేసినారు.

కేలంగి గ్రామంలో శ్రీయుత నడింపల్లి తిరుపతిరాజుగారి యిల్లు 11 గంటలకు ప్రారంభించి సుమారు 3 గంటలు సోదాచేసినారు. అత్తిలిలో కొత్తపల్లి చంద్రరావుగారి యిలు, రాంపల్లి అగ్నిహోత్రుడుగారి యిల్లు, ఆజ్జరంలో పెమ్మన్న వెంకటనరసింహరాజుగారి యిల్లు, పోడూరులో కోనూరి సత్యనీతారామరాజుగారి యిల్లు, మట్టపర్రులో దాట్ల సీతారామరాజుగారి యిల్లు, ఏలూరులో మాకీ వెంకటనారాయణగారియిల్లు సోదాచేసిరి. ఏలూరులోను, ఆజ్జరంలోను, పోడూరులోను కొన్ని కాగితములు పోలీసువారు తీసుకొనిపెళ్లిరి.

మాకీ వెంకటనారాయణగారి అరెస్టు

శ్రీ నారాయణగారి ఇంటిని 12 తేదీని సోదాచేసిన సందర్భములో నిషేధకర్మైన కరపత్రములు దొరికినవని సేరంద్రింద పోలీసువారు వారిని అరెస్టుచేసిరి. 15 రోజులు వీరు రిమాండులో ఏలూరు సబ్ జైలులో వుంచబడిరి.

దేవుని ప్రసాదంలో ఉమ్మెత్తవిషం

మోసగించినవానికి 4 సం॥ శిక్ష

బాపట్ల, ఏప్రిల్ 19:

ఒంగోలు తాలూకా ఏడుగుండ్లపాడులో భీమవరంనకు చెందిన చల్లా నరసింహము అనే అతను గంజాం శ్రీహరి అనే పేరుతో సంచరించుచు 12-4-43 సాయంత్రము 8 గంటలకు ఏడుగుండపాడుచేరెను. ప్రొద్దుపోవుటవలన ఆ గ్రామములో వుండదలచి లక్కరాజు వెంకాయమ్మ అనే ఆడమనిషి ఇంటికివెళ్లి ఆమె అనుమతిపొంది అరుసుమీద పరుండెను. వెంకాయమ్మ భోజనము చేసి పేసవిశాలము అగుటచే ఆమె పంచలో పరుండెను. అప్పుడు ఈ మారుపేరు గల శ్రీహరి తాను బ్రాహ్మణుడనియు, ప్రక్కగ్రామములో శ్రీరామనవమి జరిపించి వచ్చితిననియు తనవద్ద దేవునిప్రసాదమున్నదనియు దానిని భుజించమని రెండులడ్డు కొంతకొబ్బరి తురిమిన ప్రసాదము ఆముసలమ్మకు పెట్టెను. ఆమె అందులో కొంతమాత్రము తినెను. కొంతసేపటికి ఆమెకు మైకము క్రమ్మి నిదురించెను. అంతట శ్రీహరి ప్రక్కమీద తాళము వెదుకు తీసుకొని యింటిలో ప్రవేశించి వెండి కంచము, దాదాపు 100 రూ. వెల గల నూత్నవస్త్రములు చేతి బంగారు మురుగులు అపహరించి పారిపోయెను. వెంకాయమ్మ భుజించిన పదార్థములో విషము కలిసియుండుటచే ఆమె తెల్లవారిన తరువాతనుగూడ నిద్దురలేవక విస్మృతరూపముతో పరుండెను. యిరుగుపొరుగువారు డాక్టరునకు రిపోర్టుపంపిరి. డాక్టరుపరీక్షించి ఉమ్మెత్తవిషము కలసిన పదార్థము తినుటవలన ఇట్లు జరిగెనని నిర్ధారణచేసి చికిత్స చేసెను. మూడు రోజులకు స్పృహవచ్చి చూచుకొనగా పై వస్తువులు కనుపింపలేదు. వెంటనే పోలీసుకు రిపోర్టు చేయబడెను. పైకేసును బాపట్ల ప్రిన్సిపల్ సబ్ జెడ్జి (యలమర్తి సుబ్బారావు) గారు విచారించి నందితునకు 4 సం॥ కఠినశిక్ష విధించిరి.

అజరామరుడైన ఆచార్యులవారు

సర్ సి. ఆర్. రెడ్డి శ్రద్ధాంజలి

చిత్తూరు, ఏప్రిలు 21:

సర్ సి. ఆర్. రెడ్డిగారు కి॥ శే॥ సేలం విజయరాఘవాచారిగారిని గూర్చి ఇల్లా ప్రశంసావాక్యాలను తెలుపుతున్నారు:- చిరజీవియై చరిత్ర ప్రసిద్ధుడైనాడు. భారతి భీష్ములలో అతిరథుడు, మహారథుడు. భారతావనికంతకూ త్రికరణయా అదర్శమూర్తియై విరాజిల్లినాడు ధీరుడై బలీయుడైనాడు గాని బలీయుడై ధీరతను తెచ్చిపెట్టుకోలేదు. ప్రజాబలమే నాయకుని బలం. ఇప్పుడు మన ప్రజలు ఏకీభావం లేకను, నిర్వీర్యులుగాను వున్నారు. అయినా ఆయన బలవంతుడై వెలుగొందటానికి ఎందుకైనాసరే ఆయనసాహసం, ధైర్యం, నిశ్చలత మొదలైన సుగుణపుంజమే కారణం. ఆయన మన చరంజీవియైన భీష్ముడే గాడు, అజరామరుడు.

హిందూపురం

పురపాలకసంఘ సమావేశము

హిందూపురము, ఏప్రిలు 20:

నిన్నటిరోజు ఉదయం స్థానికపురపాలకసంఘపు అత్యవసర సమావేశం ఛేర్మను శ్రీ కట్టా వేంకటశేషయ్య అధ్యక్షతను జరిగినది.

సభలో అజండాలోని 4 వ తీర్మానమైన "పురములోని 9 ముఖ్యవీధులను వెడల్పుచేయు"విషయములో సుమారు 2 గంటలకు పైగా చర్చజరిగినది. ఈ చర్చతుదకు హిందూ-ముస్లిం కౌన్సిలర్ల వాదోపవాదాలుగ పరిణమించెను. ఆసమయమున ఛేర్మను గారు జోక్యం కల్పించుకొని ప్రస్తుత తీర్మాన విషయమై సభలో మాట్లాడవలెనే గాని తదితర విషయాలు అప్రస్తుతమంటూ సభ్యులను శాంతపరచినారు.

తరువాత ఆ తీర్మానాన్ని ఛేర్మను గారు 2 భాగాలుగా విడదీసి ఛేదాభిప్రాయములులేని మొదటితీర్మానాన్ని వోటుకు పెట్టగ పురములోని 8 ముఖ్యవీధులను వెడల్పుచేయుటకు సభ్యులు ఆమోదించిరి. ఛేదాభిప్రాయములున్న రెండవ తీర్మానమును ఓటుకు పెట్టగ మెజారిటీతో తీర్మానము ఆమోదింపబడెను

శ్రీ దేవులపల్లి నరసింహశాస్త్రి గారికి సన్మానము

మండపేట, ఏప్రిలు 17:

సుప్రసిద్ధకవులు శ్రీ దేవులపల్లి నృసింహశాస్త్రిగారికిసన్మానముజరుపుటకై ఇచ్చట ఆహ్వానసంఘ మేర్పాటుచేయబడినది. సభ సమీపించుచున్నది. ది 29-4-44, 30-4-44 తేదీలలో సభజరుపుట కేర్పాటు చేయబడినది. ప్రసిద్ధకవులు పండితులు, పౌరాణికులు ఆహ్వానింపబడిరి. మొదటినాడు కవిసన్మానము, రెండవనాడుసాహిత్యసభజరుపబడును

రాజమహేంద్రవరము

ఏప్రిల్ 17:

చాకధరల బియ్యపుడిపో కార్యనిర్వాహకవర్గమువారు జిల్లా పోలీసుసూపరింటెండెంటు శ్రీ యస్. యల్. వుడ్డుగారికిని, వారి పత్నికిని, 15 వ తేది సాయంకాలము మ్యూజియముతోటలో అల్పాహారమిందు నొసంగిరి

బెజవాడ

ఏప్రెలు 16: బెజవాడ మునిసిపల్ హైస్కూలునందు కృష్ణాకోఆపరేటివ్ స్టోర్సు జనరల్ బాడీమీటింగు జరిగెను. ఈసభవారు బెజవాడలో ఏడుబ్రాంచీలు ఏర్పరచి ప్రజాసేవ చేయుచుండిరి. ఇంకను మూడుబ్రాంచీలు పెట్టెదరని తెలియుచున్నది. ఈసంస్థల అభివృద్ధికి అధ్యక్షులు దోర్బల శేషాద్రిశాస్త్రిగారు కార్యదర్శి, పాలడుగు సీతారామయ్య చౌదరిగారును ప్రధాన కారకులు.

బెజవాడలో ప్రముఖులగు డాక్టర్లలో నొకరగు జె. యల్. నరసింహమూర్తిగారి కుమార్తెకు బందరువారగు వెంపటి రామయ్యగారి కుమారుడు లక్ష్మీనరసింహంగారికి యిచ్చి వైభవముగా వివాహము జరిపిరి.

భీమవరం

ఏప్రిల్ 16:-భీమవరన యు. యల్. సి. యం. హైస్కూలు హెడ్ మాస్టరు మేనేజరు అయిన శ్రీ యం. సామ్యుయేల్ గారు తమ ఉద్యోగమునుండి విశ్రాంతి నైకొనబోవు సందర్భమున సదరుస్కూలు ఉపాధ్యాయులు వారికి నిన్న సాయంకాలము గొప్ప వీడ్కోలు సన్మానము చేసిరి. అల్పాహారవిందొసంగిరి. తరువాత భీమవరం డిప్యూటీ కలెక్టర్ శ్రీ అలీ జనాబ్ మహమ్మద్ అమానుద్దీన్ గారు సన్మానసభ కధ్యక్షతవహించిరి. స్థానిక న్యాయవాదప్రముఖులు శ్రీ రాయసం వెంకట్రామయ్య పంతులుగారు శ్రీ సామ్యుయేల్ గారి తైలచిత్రమును బహిర్గత మొనరించిరి.

"లివరైన్స్"
పిల్లల కడుపులో బల్లవ్రాడ్కి

చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికిసంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టునట్టి ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సంశయముగా పోవును చెవిటివారు స్వచ్ఛముగావిందురు చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తి చెవుడైనను, తీరనిచెవుడైనను, జ్వరమువలనగాని, నరములబలహీనతవలనగాని గొంతునసవలనగాని, ముక్కుమరియే ఇతర అవయవములవల్లగాని కలిగిన చెవుడైనను అనుమానములేకుండ మానును చీముకారుటకూడ ఆగును. మరియు విసికిడిశక్తి శాశ్వతముగ నుండును ఈఔషధముచే వేనకువేలు చెవిటివారు బాగుగా విన గల్గుచున్నారు ధర రు 10 పోస్టేజి వేరు

ఏజంట్లు:—అప్పా అండు కంపెనీ, 286, వైనాబజారురోడ్డు, మద్రాసు.

పునర్యౌవనం పొందేదెట్లా?

రెజువైన్ చికిత్సవలన యౌవ్వనం తిరిగి పొందవచ్చును. దానిని సేవించునన్నాళ్లు నిగ్రహం కల్గియుండవలెను లేకపోతే దానిని సేవించి ప్రయోజనం లేదు. మొదటిరోజుననే గొప్పగుణం కనిపిస్తుంది. రెండు బొమ్మలున్నవి. బకటి లోపలికి పుచ్చుకునేది. రెండవది పైపూతకు. దానిని సేవించు పూర్తి కాలానికి రెజువైన్ అని చెప్పబడును. ఈ రెండుమందుల గుణము మొదటి మోతాదుకే కనిపించును. ఆరోగ్యవంతుడు దీనిని సేవించినచో యౌవ్వన సౌఖ్యాన్ని పూర్తిగా అనుభవించగలడు. 1(2-56)

పూర్తిమోతాదురు. 5/- పోస్టేజి 0-11-0 ప్రత్యేకం.

నిగ్రహశక్తిగలవారికి మాత్రమే ఔషధముపంపబడును.

అడ్రసు:-AKSIRI DAWA KHANA,
Kalan Mahal (A.P.M.) P. B. 41, DELHI.

స్టాకిస్టులు:అప్పాఅండ్ కో., వైనాబజారు, మద్రాసు.

గొప్పరకం గడియారాలు

జూయల్ అండ్ లివర్ పిన్లింగు స్విస్ తయారీంపు. వేళ సరిగా చూపును. 3 సంవత్సరాల గ్యారంటీ. క్రోమియంతో నుండునిది వేళ గలుపదరము చేరిగడియారము రూ. 14-8. మేలురకము రూ 16-8. స్త్రీలసైజు రూ 18 రోలుగోలు రూ 22. రెస్టాన్యువల్ రూ 25. మేలురకం రూ 30. రోలుగోల్డు 10సం॥ రూ 35. మేలురకం రూ 38. పోస్టేజి అ.10 వేరు. 12 గడియారాలకన్న ఎక్కువ తీసుకొంటే పోస్టేజి ఉచితంగా పంపబడును

H. DAVID & Co,
(A. M.) Post Box No, 11424.
Calcutta

క్రాస్వో
ఉపయోగంబు
అన్ని దగ్గులను
నివారించు కొనుడు
దగ్గులన్నిటికి క్రాస్వో మందు అందరు
40 మాత్రలపెట్టె 1-2-0
శాంపిల్ పాకెట్ 0-1-0
నిర్భయముగా వాడవచ్చును
ప్రత్యేకమైన కెమికల్ వెజవాడ.
స్టాక్లు, ట్రావెంగు మద్రాస్ కు, అరుణాచలాచారిధ్ర త్రిప్లికేన్
వజ్రాలు కావలెను

ప్యాసింగ్ షో

సిగరెట్లు మంచి టానిక్కు. అవి అలసిన నరాలను త్వరలో ఉపశమింపజేసి, హాయిని గల్గించి, ఆరోగ్యాన్ని వృద్ధిచేయును. ప్యాసింగ్ షోవల్ల మీరు యెక్కువ ఆనందం అనుభవించగలరు.

10 సిగరెట్లు
2½ అణాలు.

నాణ్యమైన ఆకు, అధునాతనమైన యంత్రాలు, పదునుచేయుటకు నిపుణులైన పనివారు, ఆరోగ్యశాస్త్రాను గుణ్యముగా తయారింపు. యివన్ని కలిసి ప్యాసింగ్ షో వాడువారికి ఆరోగ్యము, ఆనందము జేకూర్చును.

PSC/79

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G.T.Madras a